RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 62 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శుక్రవారం,ఆగస్టు,22,2025 | పేజీలు : 8 వెల : రూ.4/-
MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 62 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Friday, August, 22 , 2025 | PAGES : 8 RS : 4 /-



## భారత్‌పై సుంకాలు విధించడం తెలివితక్కువ పని.. అమెరికా ఆర్థికవేత విమర్శ

**వాషింగ్టన్,ఆగస్టు,21:** భారతదేశంపై ట్రంప్ సుంకాలు విధించడాన్ని అమెరికా అగ్ర ఆర్థికవేత్త జెఫ్రీ సాచ్స్ తీవ్రంగా తప్పుపట్టారు. ఇది తెలివి తక్కువ పనిగా అభివర్ణించారు. అమెరికా విదేశాంగ విధానంలో అత్యంత తెలివి తక్కువ చర్యగా పేర్కొన్నారు. భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించడం ఏ మాత్రం భావ్యం కాదన్నారు. ట్రంప్ పారిపాలన చర్యను ఖండించారు. ఇది విధ్వంసకర పరిణామం అన్నారు. ఆసియాలో భారతదేశం అతి ముఖ్యమైన భాగస్వామ్య దేశమని.. తాజా పరిణామం వాషింగ్టన్‌తో సంబంధాన్ని దెబ్బతీస్తుందన్నారు. సుంకాలు కారణంగా మంచి విశ్వాసాన్ని కోల్పోయినట్లైందని చెప్పారు. భారతదేశంపై తొలుత ట్రంప్ 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధాలు పెట్టుకున్నందుకు జరిమానాగా మరో 25శాతం సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీంతో ఆసియాలోని భారత్ టాప్ స్థానంలో నిలిచింది. మొత్తం 50 శాతం సుంకం విధించారు.

# 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్న ప్రధాని మోదీ

## నేడు బీహార్,పశ్చిమబెంగాల్‌లలో మోడీ పర్యటన



న్యూఢిల్లీ,ఆగస్టు 21హఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా – సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ ఏర్పడనుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్‌లో 13వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ,ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు.

అంతేకా కుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలో మీటర్ల పొడవైన ఆంటా–సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరులైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వంఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కార ణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుప డు తుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతు ంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార?ండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు.వారికి చాలా మేలుజరుగుతుంది' అని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది.

ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్‌సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. రేపు (ఆగస్టు 22)వ తేదీన మధ్యాహ్న4.15గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ (ఎయిర్ పోర్టు)వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

## నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా..?

### కేసీఆర్, హరీశ్ రావు పిటిషన్లపై హైకోర్టు ప్రశ్న



**హైదరాబాద్,ఆగస్టు,21,తెలంగాణ దిశ :** కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటారా..? అని తెలంగాణ అడ్వకేట్ జనరల్‌ను తెలంగాణ హైకోర్టు ప్రశ్నించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై ఇవాళ హైకోర్టులో వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరఫున సీనియర్ లాయర్లు ఆర్యమ సుందరం, శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. రాజకీయ ఉద్దేశంతోనే ఈ నివేదిక ఇచ్చారని న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. కమిషన్ నివేదిక ఆధారంగా తీసుకునే చర్యలపై ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం నిర్ణయం చెప్పడానికి సమయం కావాలని ఏజీ కోర్టును కోరారు. దీంతో విచారణను రేపటికి వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సమర్పించిన పీసీ ఘోష్ రిపోర్టు కాపీ సక్రమంగా లేదని, రిపోర్టు కాపీలో పేజీల సంఖ్య లేకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. లాయర్ ఆర్యమ సుందరం న్యాయస్థానికి క్షమాపణ చెప్పారు.వాదనల సందర్భంగా పిటిషనర్ల తరఫున వాదనలు వినిపించిన లాయర్లు కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వకుండా ఆయనకు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చారని, కేసీఆర్ అడిగినా కమిషన్ రిపోర్టు ఇవ్వలేదని వాదించారు.

## పాసైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు..


# అన్ని రకాల మనీ గేమ్స్‌పై నిషేధం



**న్యూఢిల్లీ,ఆగస్టు,21:**ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025 పార్లమెంట్‌లో పాసైంది.రాజ్యసభలో ఆ బిల్లుకు ఆమోదం దక్కింది. విపక్షాలు తీవ్ర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలోనే బిల్లును పాస్ చేశారు. ఎటువంటి చర్చ లేకుండానే బిల్లుకు పచ్చజెండా ఊపారు. కేంద్ర ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆన్‌లైన్‌లో జరిగే అన్ని రకాల మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ ఈ బిల్లును రూపొందించారు. అయితే ఈ బిల్లు ద్వారా ఈస్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను మాత్రం ప్రమోట్ చేస్తున్నారు.విపక్ష సభ్యులు ఇచ్చిన సవరణలను తోసిపుచ్చుతూ.. రాజ్యసభలో ఆ బిల్లు కు ఆమోదం దక్కింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు బుధవారం లోక్‌సభలో క్లియరెన్స్ దక్కిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ మనీ గేమ్స్, బ్యార్ బ్యాంక్స్, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వాణిజ్య ప్రకటనపై కూడా నిషేధం విధించారు.డబ్బులు డిపాజిట్ చేసి ఆన్లైన్ మనీ గేమ్స్ ఆడే విషయం తెలిసిందే. గెలిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో ఈ క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోంది.

# ఢిల్లీ స్కూళ్లకు మళ్లీ బాంబ్ బెదిరింపులు!


## ఆందోళనలు విద్యార్థులు, తల్లిదండ్రులు!



**న్యూఢిల్లీ,ఆగస్టు,21:**దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి బాంబ్ బెదిరింపులు కలకలం రేపాయి. సోమవారం నుంచి వరుసగా ఢిల్లీ స్కూళ్లకు బెదిరింపులు వస్తున్నాయి. ఈమెయిల్స్ ద్వారా బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తమై తనిఖీలు చేపట్టారు. సోమవారం 30 స్కూళ్లకు బెదిరింపులు రాగా.. విద్యార్థులను బయటకు పంపేసి సోదాలు చేశారు.ఏమీ లేనట్టుగా తేల్చారు. ఇక బుధవారం 50 స్కూళ్లకు బెదిరింపులు వచ్చాయి. ఇది నకిలీదిగా తేల్చారు. తాజాగా గురువారం ఐదు స్కూళ్లకు బెదిరింపులు వచ్చాయి. ప్రస్తుతం విద్యార్థులను బయటకు పంపి తనిఖీలు చేస్తున్నారు.గురువారం ఢిల్లీలోని ప్రసాద్ నగర్, ద్వారకా సెక్టార్ 5 సహా ఐదు పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి, దీంతో పోలీసులు, అగ్నిమాపక శాఖ వెంటనే రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్, బీజీఎస్ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్, శ్రీ వెంకటేశ్వర్ స్కూల్, గ్లోబల్ స్కూల్ వంటి విద్యాసంస్థలు ద్వారకలోనే ఉన్నాయి. విద్యార్థులను ఇంటికి పంపించి సెలవు ప్రకటించారు. వరుస బాంబ్ బెదిరింపులతో అటు విద్యార్థులు ఇటు తల్లిదండ్రుల్లో భయాందోళన నెలకొం టోంది. ఇంకోవైపు అధికారులు ఉరుకులు.. పరుగులు పెట్టిస్తున్నాయి.చివరికి నకిలీ బాంబ్‌గా తేల్చడంతో అంతా ఊపిరి పీల్చుకుంటున్నారు.

# తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..?

## కేటీఆర్ పై మంత్రి కోమటి రెడ్డి ఫైర్



**హైదరాబాద్,ఆగస్టు,21:**
కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కోమటి రెడ్డి మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..?.. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీతండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..? మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడుతెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీతెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆడబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్‌పై మాట్లాడుతున్నావ్.. అహంకార పూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటుంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే దబెస్ట్ పిఎం అని పించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీకి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. మీద విచారణ జరుగుతుంది. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం.. ఉత్తంకుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయా మీది.. నల్గొండకు ఏం చేశామో ప్రజలకు తెలుసు.. త్వరలోనే నీ బాగోతం బయటపడుతుంది అంటూ ఫైర్ అయ్యారు.

# ప్రతిపక్ష కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్‌రెడ్డి నామినేషన్



## హాజరైన సోనియా, ఖర్గే, రాహుల్ గాంధీ, శరద్ పవార్

**న్యూఢిల్లీ,ఆగస్టు,21:**ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభ సెక్రటరీ జనరల్ పి.సి. మోడీకి నామినేషన్ పత్రాలు సమర్పించారు. మొత్తం నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఇక నామినేషన్ సమయంలో సుదర్శన్‌రెడ్డి వెంట సోనియాగాంధీ,మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, శరద్ పవార్ సహా పలువురు ఎంపీలు హాజరయ్యారు. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. ఇక నామినేషన్‌కు ముందు సుదర్శన్‌రెడ్డి పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం దగ్గర నివాళులర్పించారు. ఇక సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. అదేరోజు కౌంటింగ్ జరగనుంది.

ఇక నామినేషన్ల ఉపసంహరణకు ఆగస్టు 25 వరకు గడువు ఉంది. ఇక బుధవారం ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ.రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేశారు.



# భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్ : గడ్కరీ

**న్యూఢిల్లీ,ఆగస్టు,21:**భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్ అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. రాబోయే కాలంలో పెట్రోల్, డీజిల్ వంటి సాంప్రదాయ ఇంధనాలను హైడ్రోజన్ భర్తీ చేస్తుందని తెలిపారు. రాబోయే కాలంలో రవాణా, పరిశ్రమ మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలు, బయో ఇంధనం, హైడ్రోజన్‌పై ఆధారపడి ఉంటుందని గడ్కరీ వివరించారు. హైడ్రోజన్ రోడ్డు రవాణాకు మాత్రమే పరిమితం కాకుండా రైల్వే, విమానయాన రంగంలో ఉపయోగించనున్నట్లు చెప్పారు. రైళ్లు హైడ్రోజన్‌తో నడుస్తాయని.. విమానాలు హైడ్రోజన్‌తోనే ఎగురుతాయన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడడం ఇక అంతమవుతుందన్నారు. భారతదేశం ఇటీవల జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆటోమేకర్‌గా అవతరించింది. అమెరికా ఆటో పరిశ్రమ విలువ దాదాపు రూ.కోట్లు. భారతదేశం విలువ రూ. 22 లక్షల కోట్లు అని గడ్కరీ చెప్పారు.కొద్దిరోజుల కిందట మెర్సిడెస్ గ్లోబల్ చైర్మన్ కంపెనీ భారతదేశంలో ఎలక్ట్రిక్ మెర్సిడెస్ కార్లను తయారు చేస్తుందని తనతో చెప్పారని ఆయన అన్నారు. విద్యుత్, బయో ఇంధనం, హైడ్రోజన్ టెక్నాలజీని పెద్ద ఎత్తున అవలంబిస్తే, భారతదేశం కార్బన్ న్యూట్రాలిటీ వైపు వేగంగా అడుగులు వేయడమే కాకుండా ఉద్యోగాలను సృష్టించడం, పర్యావరణాన్ని కాపాడడం, అభివృద్ధిని వేగవంతం చేస్తుందని గడ్కరీ చెప్పారు. నేడు హైడ్రోజన్ ధర కిలోకు 5–6 డాలర్లు ఉందని గడ్కరీ చెప్పారు. కానీ, దాన్ని కిలోకు డాలర్‌కు తగ్గిస్తే భారతదేశం చమురు ఉత్పత్తి చేసే దేశాల హోదాను కూడా సాధించగలదన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తా

## - కలెక్టర్ మను చౌదరి



**కీసర, ఆగస్టు 21, (తెలంగాణ దిశ)** :దమ్మాయిగూడ లోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలోని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి స్థానికులకు తెలిపారు. గురువారం కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 41 బ్లాకులలో ఉన్న సమస్యలలో కొన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని తప్పకుండా మీ సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎలక్ట్రిసిటి ఫ్లక్యూవేషన్, ట్రాన్స్ ఫార్మర్లలకు కంచెతో భద్రత, కొన్ని ట్రాన్ఫర్మర్లను వేరే చోటికి మార్చడం వంటి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ కొరకు సెల్ టవర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తామని సూచించారు. వర్షం నీరు పోవడానికి పైప్ లైన్ల మరమ్మత్తులు, ఇళ్లలో గోడలు బీటలు వారి నీరు కారడం వంటి సమస్యలను పరిష్కరిస్తామని, అదే విధంగా లిఫ్ట్ మరమ్మత్తులు చేయించడమే కాకుండా సెల్లార్ లోని నీటి వల్ల ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు ఆడుకోవడానికి పార్కు, ఆట వస్తువులు సమకూర్చడమే కాకుండా పార్కు ప్రక్కనే ఉన్న సంపుకు ప్రహారీ ఏర్పాటు చేస్తామన్నారు. 9వ అంతస్తు పైన నీరు కారకుండా పైన మొత్తం చిప్పింగ్ వర్క్ చేయిస్తామని, స్కూలు, బస్తీ దవఖానా, అంగన్ వాడీ సెంటర్ ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తామన్నారు. స్ట్రీట్ లైట్లు, బస్సు సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటి వారు ప్రతి రోజు వచ్చి చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా మీ పరిసరాలను మీరు శుభ్రంగా ఉంచుకుంటే పాములు, తేళ్లురావని స్థానికులకు సూచించారు. ప్రతి ఇంటిలోనికి నీరు వస్తుందని, డ్రైనేజీ వాటర్ పైకి వస్తున్నాయని స్థానికులు తెలుపగా కలెక్టర్ స్పందిస్తూ ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ధార్మికత, ఆధ్యాత్మిక పెంపొందేలా మీరు కోరిన చోట మందిరం, మసీదు, చర్చి నిర్మించి ఇస్తామని కలెక్టరు తెలిపారు. అంతే కాకుండా మీరు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఎన్నికలు నిర్వహించి మీలో కొంత మందిని ఎన్నుకొని వారిద్వారా ప్రస్తుత సమస్యలు కాకుండా భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు. ఇవే కాకుండా స్థానికులు కోరిన స్మశాన వాటిక, ఉపాధి వంటి సమస్యలను కూడా పరిష్కరిస్తానని కలెక్టరు హామీ ఇచ్చారు. అన్ని బ్లాకులు కలియ తిరిగి సమస్యలను పరిశీలించి స్పందించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేసి



కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా హౌజింగ్ అధికారి రమణమూర్తి, కీసర ఎంఆర్ఓ అశోక్, దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలోని స్థానిక సమస్యలపై సీపీఎం సర్వే



**శేరిలింగంపల్లి, ఆగస్టు 21, (తెలంగాణ దిశ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు కాలనీలో స్థానిక సమస్య లపై సీపీఎం బృందం సర్వే జరిపింది. పైప్ లైన్ రోడ్ లో గత కాలంగా గుంతల మయంగా ఉన్న రోడ్డు ను పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అనంతరం నల్లగండ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలను డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పేదల సౌకర్యం కోసం నిర్వహించే ఆరోగ్య కేంద్రాల్లోనూ మందుల సరఫరా లేక రోగులకు వైద్య సేవలు అందడం లేదని విమర్శించారు. సీపీఎం నియోజకవర్గ ఇంచార్జ్ శోభన్ ఆధ్వర్యంలో జరిగిన్ సర్వే కార్యక్రమం లో పలువురు సిపిఎం, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## - జోనల్ కమిషనర్ బోర?డే హేమంత్ సహదేవ్ రావు

**శేరిలింగంపల్లి, ఆగస్టు 21( తెలంగాణ దిశ) :** త్వరలో జరగనున్న గణేష్ ఉత్సవాలతో పాటు నిమజ్జనానికి అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర?డే హేమంత్ సహదేవ్ రావు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ముందస్తు పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలని ఎటువంటి పొరపాట్లు, అసౌకర్యాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీ, జోనల్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ సహా పలు విభాగాలకు చెందిన అధికారులతో కలిసి గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశాలు నిర్వహించి మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువు, రాయ సముద్రం చెరువు, సాకి చెరువు, గంగారం చెరువు, గౌతమ్ బేబీ పాండ్, కడియం కుంట, దుర్గం చెరువులతోపాటు ప్రధాన, అంతర్గత రహదారులను శుభ్ర పరచాలని ఆదేశించారు. ఆయా విభాగాల నడుమ ఎటువంటి సమన్వయ లోపం లేకుండా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహణను అత్యంత పకడ్బందీగా చేపట్టాలన్నారు. వినాయక ప్రతిమల




నిమజ్జనానికి బేబీ పాండ్లకు సిద్ధం చేయాలని, వాటిల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ముందస్తుగా తొలగించి సంసిద్ధం చేయాలని సూచించారు. శోభాయాత్రలు జరిగే ప్రాంతాలలో రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, పాండ్ల వద్ద విద్యుత్ దీపాలు, సానిటేషన్ సహా అన్ని అనుబంధ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చెరువుల పరిరక్షణకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని, డెంగ్యూ కేసులు గుర్తించ బడిన ప్రాంతాలలో నివారణ చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ విభాగాన్ని ఆదేశించారు. సీఎస్ఆర్ కింద పచ్చదనం, పార్కుల నిర్వహణకు చర్యలు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీలు, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం , పట్టణ ప్రణాళిక, ఎంటమాలజీ విభాగాలతో పాటు ఆయా విభాగాల అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్, మెంబర్లు పాల్గొన్నారు.

# గాజుల రామారం గాలిపోచమ్మ బస్తీ ప్రభుత్వ స్థలంలో భారీగా కూల్చివేతలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, (తెలంగాణ దిశ) :** గాజులరామారం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 307 ప్రభుత్వ స్థలంలో వెలిసిన ఆక్రమణలను కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు గురువారం కూల్చివేశారు. గాజులరామారం పరిధిలోని గాలిపోచమ్మ బస్తి లో గత కొద్ది రోజులుగా రాత్రి వేళల్లో నిర్మిస్తున్న సింగిల్ రూములను రెవెన్యూ ఇన్ స్పెక్టర్ కలీం తన సిబ్బందితో కలిసి కూల్చి వేయించారు. రెవెన్యూ అధికారులు కబ్జాదారులను పలుమార్లు హెచ్చరించినా, పోలీసు కేసులు నమోదు చేయిస్తున్నా ఇక్కడ ఆక్రమణలు ఆగడం లేదు. గత మంగళవారం రెవెన్యూ సిబ్బంది కబ్జాలను తీసివేయడానికి ప్రయత్నించిన స్థానిక బస్తి ప్రజలు, రాజకీయ నేతలు అడ్డుకోవడంతో తాత్కాలికంగా కూల్చివేతల ఆపిన రెవెన్యూ అధికారులు గురువారం కొరఢా ఝులిపించారు. గురువారం పోలీసు బందోబస్తును భారీగా మోహరించిన రెవెన్యూ అధికారులు ఇటీవల వెలసిన నూతన అక్రమ కట్టడాలను తొలగించేశారు. అడ్డువచ్చిన పలువురిని పోలీసు సిబ్బంది అడ్డుకొని పక్కకు తప్పించడంతో ఆక్రమణలను రెవెన్యూ అధికారులు తొలగించేశారు. గత కొద్ది రోజులుగా రాత్రి వేళల్లో నిర్వహించిన 15 రూములను, పలు బేస్ మెంట్ లను రెవెన్యూ సిబ్బంది జెసిబి సహకారంతో తొలగించేశారు.

**కబ్జాలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం- ఆర్ ఐ కలీం**

గాజుల రామారావు పరిధిలోని ప్రభుత్వ స్థలాలలో కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారికైనా కటకటాలు లెక్కించాల్సి వస్తుందని రెవెన్యూ ఇన్స్పెక్టర్ కలీం హెచ్చరించారు. గురువారం ఆయన గాజులరామారం 307 సర్వేనెంబర్ లోనిగాలి పోచమ్మ బస్తి లో ఆక్రమణల కుల్చివేతల అనంతరం మాట్లాడారు. వాస్తవంగా 307 సర్వేనెంబర్ లో చాలా భాగం స్టేట్ ఫైనాన్స్‌కార్పొరేషన్ సంస్థకు మండల రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేసి అప్పగించామని అయితే స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కబ్జాలు చోటు చేసుకుంటున్నయని తెలిపారు. ఎవరైనా కబ్జాలకు పాల్పడితే వారిపై పోలీసు కేసులు పెట్టి కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు.




# జై జవాన్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ ను స్వాధీనం చేసుకున్న జిహెచ్ఎంసి

## - 12 ఏళ్ల పోరాటానికి దక్కిన ఫలితం : తాడూరి గగన్ కుమార్




**ఏఎస్ రావునగర్, ఆగస్టు 21, (తెలంగాణ దిశ)** :కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ ను ఎట్టకేలకు జిహెచ్ఎంసి స్వాధీనం చేసుకుంది. గురువారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఎస్టేట్స్ ఆఫీసర్ లావణ్య కాంప్లెక్స్ లోని 10 షట్టర్లకు తాళాలు వేసి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ఇన్నాళ్లు కాలనీ సంక్షేమ సంఘం ఆధీనంలో ఉండేది. షాపింగ్ కాంప్లెక్స్ స్వాధీనం చేసుకోవడం పట్ల సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. పన్నెండు




సంవత్సరాల పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ ను స్వాధీనం చేసుకోవాలని గత 12 సంవత్సరాలుగా అనేక సార్లు విజ్ఞప్తులు, ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు.

ప్రజా ప్రభుత్వం ప్రారంభించిన ప్రజావాణి ద్వారా సమస్య పరిష్కారమైందన్నారు. ఇందుకు సహకరించిన జిహెచ్ఎంసి ఎస్టేట్ విభాగం అధికారులతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు జిహెచ్ఎంసి స్వాధీనం చేసుకున్న కమర్షియల్ కాంప్లెక్స్ లోని షట్టర్లను ఓపెన్ టెండర్ల ద్వారా నిరుద్యోగ యువకులకు కేటాయించాలని ఆయన కోరారు. గత 12 సంవత్సరాలుగా అద్దె రూపంలో వసూలు చేసుకున్న రూ. కోటి రూపాయలను ప్రభుత్వం రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని ఆయన అన్నారు.

# ఎలివేటెడ్ కారిడార్ భూసేకరణ కార్యక్రమాన్ని త్వరితగతిన చేపట్టాలి

**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 21, (తెలంగాణ దిశ)** :సికింద్రాబాద్ నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి స్థల సేకరణ పురోగతి పై హెచ్ఎండిఏ కమీషనర్ సర్ఫరాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సును మెట్రోపాలిటన్, హైదరాబాదు, మేడ్చల్ జిల్లా అధికారులతో నిర్వహించారు. భూసేకరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోయిన వారికి ఆర్ అండ్ ఆర్ పాలసీ ప్రకారం పరిహారం అందించాలని, అవసరమైన చోట ప్రత్యామ్నాయంగా ఇళ్లు అందించాలని సూచించారు. అల్వాల్ లోని సత్యా అపార్ట్ మెంట్ వారికి కలిగే నష్టాన్ని అంచనా వేసి నివేదిక సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శామీర్ పేటలోని భూ సేకరణలో ఉన్న సాయిబాబా గుడి స్థలానికి మరొక చోట స్థలాన్ని కేటాయించి గుడి నిర్మించడానికి గ్రామస్తులను ఒప్పించాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన స్థలాన్ని గుర్తించి వివరాలు తెలియజేయాలన్నారు. భూసేకరణ కార్యక్రమాన్ని త్వరితగతిన చేపట్టాలని కమీషనర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొని కమీషనర్ కు వివరాలు తెలియజేసారు. ఎస్ డిసి డిప్యూటి కలెక్టర్ మాలతి, అల్వాల్, శామీర్ పేట్ మండల తహాసీల్దార్లుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# నిజాంపేట్ శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ట



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, (తెలంగాణ దిశ) :**

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ గోకరాజు రంగరాజు కళాశాల రహదారిలోని శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ట మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాం పేట మాజీ నగర మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, గ్రామ పెద్దలు కొలను లీడర్ నరసింహారెడ్డి, నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కొలను చంద్రశేఖర్ రెడ్డి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, బుర్ర దేవి చందు ముదిరాజ్, ఆవుల పావని జగన్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు తలారి వీరేష్, శ్రీ పాత పెద్దమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షుడు కొలను జనార్దన్ రెడ్డి, కొలను జయరాంరెడ్డి, కొలను రాజమోహన్ రెడ్డి, కొలను ప్రతాపరెడ్డి, కొలను విజయలక్ష్మి, కులను కమలమ్మ, కొలను జ్యోతి, కొలను మాధవి, కొలను ముత్యంరెడ్డి, గ్రామ పెద్దలు, అమ్మవారి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరి వరదలతో స్తంభించిన రాకపోకలు

## - భద్రాచలం దుమ్ముగూడెం మధ్య రాకపోవతలు బంద్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 21, (తెలంగాణ దిశ)**:గోదావరి వరదలతో ప్రయాణికులు అతలా కుతలమవుతున్నారు. గురువారం ఉగ్రరూపం దాల్చిన గోదావరి 52 అడుగులకు పెరగడంతో దుమ్ముగూడెం మండలం తూర్పాక కల్వర్టు వద్ద రోడ్డు కొట్టకపోవడంతో వరద నీరు రోడ్డు మీదకు వచ్చాయి దీంతో భద్రాచలం దుమ్ముగూడెం మండలాల మధ్య రాకపోకలు స్తంభించాయి. భద్రాచలం నుంచి చర్ల వెళ్లాలంటే ఎటపాక పాలిటెక్నిక్ కాలేజ్ రోడ్డులో వెళ్లి మారాయిగూడెం మీదగా లక్ష్మీ నగర్ నుంచి వాహనాలు నడుస్తున్నాయి. బూర్గంపాడు మండలం



సారపాక బ్రిడ్జి దగ్గర రోడ్డుపైకి వరద నీరు చేరడంతో బూర్గంపాడు సారపాకల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో భద్రాచలం నుంచి ఖమ్మం వెళ్లేవారు మణుగూరు క్రాస్ రోడ్డు మీదుగా వెళ్తున్నారు.



## సంపాదకీయం

### విలీనమే పరిష్కారమా..?

పహల్గామ్ లో ఉగ్రదాడితో అందాల కశ్మీరం... అల్లకల్లోలంగా మారింది. ఉగ్రతూటాకు ఆ ప్రాంతం అల్లాడిపోయింది. ముష్కరుల రాక్షసకాండకు 26 మంది అమాయకులు బలయ్యారు. దీంతో భారత్, పాక్ మధ్య వివాదం మరింత ముదిరింది. భారత్ సరిహద్దుల్లో ఆయుధాలు సిద్ధం చేసుకుంటూనే... పాక్‌కు వెన్నులో వణుకుపుట్టేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఖరాకండిగా పాక్‌తో దౌత్య సంబంధాలు తెంచేసుకుంది. పహల్గామ్ ఉగ్రదాడిని అమెరికా, రష్యా, చైనా, శ్రీలంక, ఇటలీ, ఇజ్రాయెల్, ఫ్రాన్స్, జర్మనీ సహా పలుదేశాలు ఖండించాయి. ఉగ్రవాదుల ఏరివేతకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలపై పోరాటంలో మద్దతుగా ఉంటామని ప్రకటించాయి. దీంతో ప్రపంచదేశాల సపోర్టుతో పాక్‌ను భారత్ ఒంటరిని చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తోంది. ఇటు జీ20 దేశాల రాయబారులతోనూ భారత విదేశాంగ శాఖ భేటీ అయ్యింది. దౌత్యవేత్తలకు పహల్గామ్ ఉగ్రదాడి గురించి కళ్లకు కట్టినట్లు వివరించారు భారత విదేశాంగ అధికారులు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న తీరును? భారత్‌పై పాక్ పదేపదే కవ్వింపులకు దిగుతున్న పరిణామాలను దౌత్యవేత్తలకు తెలియజేశారు. పాక్ కుట్రలను ఇటు అఖిలపక్ష సమావేశంలోనూ వివరించింది కేంద్రం. రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాక్ తీరుపై అన్నిపార్టీలు కన్నెర్ర చేశాయి. పాక్ విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా స్వాగతిస్తామంటూ కాంగ్రెస్ అగ్రనేతలు సైతం మద్దతిచ్చారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ విలీనం' భారత్‌లో రాజకీయంగా, భద్రతపరంగా అత్యంత చర్చనీయమైన అంశం. ఈ విషయంపై భారత్‌లో ప్రభుత్వ విధానాలూ, ప్రజల భావోద్వేగాలూ గట్టి స్థాయిలో ఉన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడితో మరోసారి పీఓకే విలీనంపై జోరుగా చర్చ జరుగుతోంది. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దుశ్చర్యకు 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశం మొత్తాన్నిగ్భ్రాంతికి గురిచేస్తోంది. అయితే, ఈ దాడిని పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ తిరిగి స్వాధీనం చేసుకోడానికి మార్గం సుగమం చేసిందా? పాకిస్థాన్‌తో పూర్తిస్థాయి యుద్ధం జరిగి త్వరలోనే పీఓకే విలీనం అవుతుందా? దాయాది పాకిస్థాన్ కుట్రలకు అడ్డుకట్ట పడుతుందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఈ దిశగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేయబోతుందని చెబుతున్నారు. ఇదే సమయంలో తాజాగా, ప్రముఖ జ్యోతిషుడు ఏడాది కిందట చెప్పిన జోస్యం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. పహల్గామ్ దాడి పీఓకేలోని చాలా భూభాగాన్ని భారత సైన్యం స్వాధీనం చేసుకోడానికి కీలక అవకాశం కల్పించిందని, ఈ విషయంలో ఆర్మీ విజయం సాధిస్తుందంటూ రుద్ర కరణ్ ప్రతాప్ అనే జ్యోతిషుడు అంచనా వేశారు. గతంలో ఈయన చెప్పిన జోస్యాలు ఫలించడంతో దీనిపై నమ్మకం పెరిగింది. వాస్తవానికి గతేడాది ఏప్రిల్ మొదటి వారంలోనే ఈ జ్యోతిషుడు.. ప్రధాని మోదీ, పీఓకే స్వాధీనం గురించి జాతకం చెప్పడం విశేషం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం కుజ మహదశలోకి ప్రవేశించారని, మూడోసారి ఆయన పదవిలోకి వచ్చి.. దేశ భూభాగానికి సంబంధించిన వివాదాలపై దృష్టిసారించి సత్ఫలితాలు సాధిస్తారన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఏప్రిల్ 2025 నుంచి సెప్టెంబరు 2025 మధ్య భారత్‌లో విలీనం అవుతుందని 2024 ఏప్రిల్ 6న ట్వీట్ చేశారు. దీనికి ప్రత్యేక క్రెడిట్ లేదా గుర్తింపు అవసరం లేదంటూ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. తాజాగా, పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం అప్పట్లో తాను పెట్టిన పోస్ట్‌ను జ్యోతిషుడు రీపోస్ట్ చేస్తూ.. "ఏప్రిల్ 22, 2025 నాటి సంఘటనలు ఒక కీలకమైన క్షణాన్ని సూచిస్తాయి.. పహల్గామ్‌లో జరిగిన ఒక దారుణమైన, పిరికిపంద ఉగ్రవాద దాడి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను రేకెత్తిస్తుంది.. ఈ సమయంలో పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లోని గణనీయమైన భాగాన్ని భారత సైన్యం తిరిగి స్వాధీనం చేసుకుంటుంది" అని ట్వీట్ చేశారు. దేశ విభజన అనంతరం 1947లో పాకిస్థాన్ ఆక్రమించుకున్న కశ్మీర్‌లోకి కొంత భూభాగమే పీఓకే. దీనిని అధికారికంగా తమ భూభాగంగా భారత్ భావిస్తుంది. సంవిధాన పరంగా జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మొత్తం భారత్‌లో భాగమే. పీఓకేను స్వాధీనం తిరిగి స్వాధీనం చేసుకోవడమే లక్ష్యమని భారత పార్లమెంటు 1994లో ఏకగ్రీవంగా తీర్మానించింది కూడా. అయితే, విలీనం అంత ఆషామాషీ కాదు. ప్రస్తుతం పాకిస్థాన్ అధీనంలో ఉన్న పీఓకేలో పాక్ సైన్యం ఆధిపత్యం చెలాయిస్తోంది. ఇటీవల అక్కడ హమాస్ నేతల పర్యటన, ఉగ్రవాద శిబిరాల ఉనికిపై భారత్‌కు ఆగ్రహాన్ని కలిగించాయి. ఉగ్రదాడుల నేపథ్యంలో ఖనీఐపై కేంద్రం మరింత దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ–దౌత్యపరంగా: అంతర్జాతీయంగా పాక్‌పై ఒత్తిడి తెచ్చి, దానిని భారత్‌కు తిరిగి అప్పగించే మార్గం (కానీ ఇది చాలా కష్టం). రక్షణ చర్య: సైనిక మార్గంలో తిరిగి స్వాధీనం చేసుకోవడం. అయితే, ఇది పూర్తి స్థాయి యుద్ధానికి దారితీయవచ్చు. ప్రజా ఉద్యమాల ద్వారా: పీఓకే లో నివసించే ప్రజలు పాకిస్థాన్ పాలనపై అసంతృప్తిగా ఉండటం, స్వేచ్ఛను కోరడం దీన్ని భారత్ అనుకూలంగా మలచుకోవడం. ఇటీవల కేంద్రంలోని పెద్దలు కొన్ని సందర్భాల్లో పీఓకేను స్వాధీనం చేసుకుంటామని బహిరంగంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సరిహద్దు ఉగ్రవాదంపై తీవ్ర స్థాయిలో స్పందిస్తున్న నేపథ్యంలో ఖనీఐపై మరింత దృష్టిసారించే అవకాశం ఉందని అంటున్నారు. మరి ఈ ప్రయత్నాలు ఎంతవరకు సఫలమవుతాయో? జోస్యం ఫలిస్తుందో లేదో వేచిచూడాల్సిందే.

# భద్రాద్రిలో అప్రమత్తంగా అధికారులు







**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 21, (తెలంగాణ దిశ) :**ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి వరద గురువారం రాత్రికి 52 అడుగులతో నిలకడగా ఉంది. ఉదయం నుంచి రాత్రి పదింటి వరకు క్రమేపి పెరుగుతుంది. విస్టా కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న స్లూయిస్ల వద్ద నుంచి గోదావరి వరద రామాలయం పరిసర ప్రాంతాలకు రాకుండా ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ వారు బాహుబలి మోటార్లతో వరద నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. అది రాత్రి 53 అడుగులకు చేరుకుంటే మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన కేంద్రాలకు వరద బాధితులు వెళ్లాలని కోరారు. రాత్రి పదింటి వరకు మాత్రం 52 అడుగులు ఉండగా రెండవ ప్రమాదక హెచ్చరిక కొనసాగుతుంది. శబరిపోటుతో పోటు ఉండటంతో గురువారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు గోదావరి వరద నిలకడగా ఉంది. జిల్లా అధికారులను మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అప్రమత్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రాణా నష్టంతో పాటు ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

**కరకట్ట వద్ద పోలీస్ పహారా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు పట్టణ పోలీసులు గోదావరి కరకట్ట దగ్గర ఎవరిని వెల్లనీయకుండా అడ్డుకుంటున్నారు. గోదావరి వచ్చింది అంటే చాలు సెల్ఫీలు దిగడానికి పట్టణవాసులు వచ్చే అవకాశాలు ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు ఈ నేపథ్యంలోని మైకుల ద్వారా అనౌన్స్ చేస్తూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

## నాయక్ నగర్ బంజారా కాలనీలో నూతన సిసి రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన





**కాప్రా, ఆగస్టు 21, (తెలంగాణ దిశ) :**కాప్రా డివిజన్ పరిధిలోని నాయక్ నగర్ బంజారా కాలనీలో నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులను మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ నాయక్ నగర్ బంజారా కాలనీలోని పగిలి గుంతలమయమైన అంతర్గత రోడ్లతో అవస్థలు పడిన కాలనీవాసులకు అంతర్గత రోడ్ల నిర్మాణ పనులతో సమస్య తీరనుందని తెలిపారు. అలాగే డివిజన్ లోని శ్రీ నగర్ కాలనీలోని ప్రధాన అంతర్గత దారి శ్రీరామ్ నగర్ నుండి కాప్రా తహసిల్దార్ కార్యాలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో డివిజన్ లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ మాట్లాడుతూ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ సూరజ్, నాయక్ నగర్ బంజారా కాలనీ వాసులు పార్వతి నాయక్, కాలనీవాసులు పాల్గొన్నారు.




## సిపిఎం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకుడు మహమ్మద్ సలీం మృతి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, (తెలంగాణ దిశ)** :భారత కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకుడు మహమ్మద్ సలీం గురువారం మృతి చెందారు. ప్రస్తుతం పార్టీలో ఆయన మండల కమిటీ సభ్యులుగా కొనసాగు తున్నారు. మహమ్మద్ సలీం మృతి పట్ల సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ప్రగాఢ సానుభూతిని తెలిపింది. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు రోడా గాజులరామారం మేస్త్రీ నగర్ లో అంత క్రియలు నిర్వహించనున్నట్లుజన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రావుల వరప్రసాద్ తెలిపారు. మమ్మద్ సలీం సిద్ధాంతానికి కట్టుబడి పని చేసిన నిజమైన కార్యకర్తగా పలువురు అభివర్ణించారు. పార్టీ పట్ల అకుంఠిత మైన దీక్షతో సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అనేక పోరాటాలు చేశారని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## నిజాంపేట్ కార్పొరేషన్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ల నియామకం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, (తెలంగాణ దిశ)** :నిజాంపేట్ కార్పొరేషన్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ గా మందపాటి శ్రీధర్ రెడ్డి, కో కన్వీనర్లుగా ఏనుగుల నర్సింహారెడ్డి, కాసాని నర్సింహులు ముదిరాజ్ లు నియమితులయ్యారు. మల్లన్న టెంపుల్ లో జరిగిన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గణేష్ ఉత్సవాలను నిర్విఘ్నంగా, సాంప్రదాయ పద్ధతిలో భక్తి శ్రద్ధలతో ఎటువంటిఆటంకాలు లేకుండా నిర్వహించుకోవాలని నిర్ణయించారు. ముఖ్యంగా నిమజ్జన ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, మండపాల నిర్వహణ, పోలీస్ సెక్యూరిటీ, విద్యుత్ అధికారులతో సమన్వయం, మున్సిపల్ నుంచి నిమజ్జన ఘాట్ వద్ద ఏర్పాట్లు తదితర అంశాలపైన చర్చించారు.

## గణేష్ మండపాలకు, విద్యుత్ కనెక్షన్లకు ఆన్ లైన్ అనుమతులు ఇవ్వాలి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, (తెలంగాణ దిశ) :** గణేష్ మండపాలకు, విద్యుత్ కనెక్షన్లకు ఆన్ లైన్ అనుమతులు ఇవ్వాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బాచుపల్లి సీఐ సతీష్ ను కోరారు. గణేష్ మండపాలను పబ్లిక్ ప్లేస్ లలో పెట్టేవారు ఆన్ లైన్ పర్మిషన్లు తీసుకోవడం అలాగే బహిరంగ ప్రదేశాలలో మండపాలను పెట్టుకునే వారికి ఎలక్ట్రిక్ బిల్లు ఖచ్చితం అనే దానికిసంబంధం లేకుండా ఆన్ లైన్ పర్మిషన్లు అడిగిన వారికి పర్మిషన్లు ఇవ్వాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు బాధ్యతగా ఆన్ లైన్ అనుమతులు తీసుకోవాలని కోరారు. గణేష్ నవరాత్రులను విజయవంతంగా పూర్తి చేయడానికి భక్తులందరూ పోలీస్ వారికి సహకరించడంతో పాటు ఈ నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యే వరకు తగిన చర్యలు చేపట్టాలని బాచుపల్లి సీఐ సతీష్ కుమార్ ను కోరారు.




ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, బిక్షపతి యాదవ్, ప్రసాద్ రాజు, సుమన్ రావు, సచిన్, త్రినాథ్, భూపాల్, సురేష్, ప్రహల్లాద్, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బోపన్న డెంటల్ కేర్ ప్రారంభం



### - ఏఐసీసీ నేత జెట్టి కుసుమ కుమార్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, (తెలంగాణ దిశ) :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో డాక్టర్ ఫణి ప్రణీత నూతనంగా ఏర్పాటు చేసుకున్న బోపన్న డెంటల్ కేర్ ను గురువారం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మాజీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో విశిష్టమైనదని, దాని ద్వారా వచ్చే సంతృప్తి ఎక్కడ దొరకదని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలను హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న ఆరోగ్య పరిరక్షణ విషయాల్లో డెంటల్ కేర్ కు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మైనార్టీ అధ్యక్షులు ఎండి అంజాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, హరికిరణ్ పటేల్, వాసు, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రింగ్ రైలు డీపీఆర్ రెడీ

హైదరాబాద్: తెలంగాణలో ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ ఖరారైంది. 392 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టుకు రూ.12,070 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. దక్షిణ మధ్య రైల్వే దీన్ని 8 జిల్లాలు, 14 మండలాల పరిధిలో చేపట్టనుంది, ఇందులో 26 కొత్త రైల్వే స్టేషన్లు ఉంటాయి. ఆరు చోట్ల రైల్ ఓవర్ రైల్ వంతెనలు నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధికి, రవాణా మెరుగుదలకు కీలకం కానుంది. తెలంగాణలో ప్రతిష్టాత్మక ఔటర్ రింగ్ రైలు (హైదరాబాద్ రీజినల్ రింగు రైల్) ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ ఖరారైంది. 392 కిలోమీటర్ల పొడవునా సాగే ఈ ప్రాజెక్టుకు రూ.12,070కోట్లు వ్యయం అవుతుందని అంచనా. దక్షిణ మధ్య రైల్వే ఈ ప్రాజెక్టును రాష్ట్రంలోని 8 జిల్లాలు, 14 మండలాల పరిధిలో చేపట్టాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ మార్గంలో 26 కొత్త రైల్వే స్టేషన్లు రానున్నాయిముందుగా 508 కిలోమీటర్ల పొడవుతో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, గనుల మంత్రి కిషన్‌రెడ్డి సూచనల మేరకు 392 కిలోమీటర్లకు తగ్గించారు. హైదరాబాద్ రీజినల్‌రింగ్ రోడ్డుకు దగ్గరగా ఉండేలా ఈ అలైన్‌మెంట్‌ను ఎంపిక చేశారు. ఆర్ఆర్ఆర్‌కు 3–5 కి.మీ. దూరంలో ఉంటుంది, రెండు చోట్ల మాత్రం 11 కి.మీ. దూరం ఉండనుంది. దూరం తగ్గినా.. అభివృద్ధికి అధిక అవకాశాలు న్న ప్రాంతాలకు దగ్గరగా ఈ మార్గం రానుండటం దీని ప్రధాన ఉద్దేశ్యం. ఈ 392 కిలోమీటర్ల రింగ్ రైలు ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు రైల్వే బోర్డుకు పంపించడానికి సిద్ధమవుతున్నారు. ఈ ప్రాజెక్టులో ఆరు చోట్ల రైల్ ఓవర్ రైల్ వంతెనలు నిర్మించనున్నారు. అంటే పాత రైలు మార్గాలపై కొత్త లైన్‌ను ఎత్తుగా, ఫ్లైఓవర్‌లో నిర్మిస్తారు. ఈ ప్రాంతాలుగా మాసాయిపేట, గుళ్లగూడ, బూర్గుల, వలిగొండ, వంగపల్లి, గజ్వేల్‌లను ప్రతిపాదించారు.

# రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

## బిసిల పోరాటానికి సంపూర్ణ మద్దతు - సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, (తెలంగాణ దిశ) :** స్వయం ప్రతిపత్తి గల రాజ్యాంగ బద్ధ సంస్థలను బిజెపి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసి అధికారాన్ని కేంద్రీకృతం చేసుకునేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే సిబిఐ, ఈడి, న్యాయవ్యవస్థ, నీతి అయోగ్ తదితర వ్యవస్థలను స్వతంత్రంగా పనిచేయనివ్వడంలేదని విమర్శించారు. చివరకు ప్రధానమంత్రి కార్యాలయం ఏది చెబితే రాష్ట్రపతి భవన్ అది చేసే స్థాయికి పరిస్థితి దిగజారిందన్నారు. మరోవైపు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్టను, ప్రయోజనాలను కాపాడడంలో ప్రధాన మోదీ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. మేడ్చల్ జిల్లా 'కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వర రావు నగర్' (గాజుల రామారం), 'కామ్రేడ్ ఎన్.బాలమల్లేశ్ హాల్'లో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలో రెండవ రోజు ప్రతినిధుల సభలో ఆయన ప్రసంగించారు. డాక్టర్ నారాయణ మాట్లా డుతూ భారత పార్లమెంటరీ వ్యవస్థను కుదించి నాశనం చేయడం ద్వారా దేశాన్ని ఏకఛత్రాధిపత్యంగా పాలించడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్లు దేశాభివృద్ధి జరగడంలేదని, కార్పొరేట్ సంస్థల అభివృద్ధికి కుట్ర జరుగుతున్నదని, బిజెపిని వ్యతిరేకించే వారిని రాజకీయ కక్షతో జైలులో పెట్టడం, నక్సలైట్ల అంతం పేరుతో అటవీ, గిరిజన సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

ముప్పై రోజులు జైలులో ఉంటే చట్టసభల పదవులను రద్దు చేసేందుకు చట్టం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఒక వేళ అలాంటి చట్టం తీసుకువస్తే దాదాపు రెండేళ్లు జైలులో ఉన్న అమిత్‌షా పదవినే తొలుత రద్దు చేయాలన్నారు. దేశంలో వసూలు అవుతున్న రూ.22 లక్షల కోట్లలో సామాన్య ప్రజలు, సంపన్నులు చెల్లిస్తున్న వాటా ఎంతో ప్రకటించడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతున్నదని నారాయణ ప్రశ్నించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా బెదిరింపు, బ్లాక్‌మెయిల్ దోరణిని అవలంభిస్తున్నదని, అమెరికా అధ్యక్షులు ట్రంప్ శవాలపై పేలాలు ఏరుకునే రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యంత ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశం అమెరికాకు భయపడాల్సిన అవసరం ఏమిటని డాక్టర్ నారాయణ ప్రశ్నించారు. భారత అలీన విధానానికి వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం ఇజ్రాయిల్ తదితర దేశాలకు మద్దతు ఇస్తుందన్నారు.


ఉప రాష్ట్రపతి స్థాయి వ్యక్తి చట్ట సభ నుంచి రాత్రికి రాత్రి మాయం కావడం భారతదేశ చరిత్రలో మొదటిసారి అన్నారు. చట్టసభల్లో ప్రభుత్వానికి మద్దతు కోసం ఎంపిల లొసుగులను ఆసరాగా చేసుకుని ఈడి, ఐటి దాడులను చేస్తున్నారని, వారికి లొంగితే క్షమాభిక్ష పెడుతున్నారని, లొంగకపోతే జైలుకు పంపుతున్నారన్నారు. చివరకు ఉప రాష్ట్రపతి ఎన్నికలో సైతం ప్రజాప్రతినిధులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఎపిలోని చంద్రబాబు నాయుడు, జగన్ పార్టీ సభ్యులు బిజెపి అభ్యర్థికి ఓటు వేయనట్లయితే మరుసటి రోజే వారు జైలులో ఉంటారన్నారు. బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, వైఎస్ఆర్‌సిపిలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో అవగాహన ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధానాలను అవలంభించినా అందుకు మద్దతు తెలిపాల్సిన అవసరం లేదని, విధానాల ఆధారంగా మద్దతు ఇవ్వాలని, అవసరమైతే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ఆయన అన్నారు.

**ట్రాన్స్‌జెండర్‌లకు సభ్యత్వం ఇవ్వాలి**

సమాజంలో పెద్ద సంఖ్యలో ఉన్న ట్రాన్స్‌జెండర్‌లకు కూడా కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం ఇవ్వాలని, వారి సమస్యలపై దృష్టి సారించాలని డాక్టర్ నారాయణ సూచించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయనట్లయితే ప్రజా సంఘాల మనుగడ కష్ట సాధ్యమని అన్నారు. ప్రజా పోరాటాలు కొనసాగించాల్సిందేనని ఆయన ఉద్ఘాటించారు. యువత, విద్యార్థులు, మహిళలను పార్టీలో ప్రోత్సహించాలలన్నారు. వెనుకబడిన తరగతుల (బిసి) కు 52 శాతం రిజర్వేషన్‌ను, రాజ్యాంగపరమైన హక్కులను కల్పించాలని బిసిలు చేస్తున్న పోరాటానికి కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, వారితో కలిసి కదనరంగంలోకి దిగాల్సిందేనన్నారు.



# 'జిమ్‌కు ఎందుకు వెళ్తున్నావ్..?



'జిమ్‌కు ఎందుకు వెళ్తున్నావ్?' అని ఎవరినైనా అడిగితే.. స్లిమ్ కావడానికనో.. కండలు పెంచడానికనో సమాధానం చెప్పడం సహజం. కానీ, నేటి యంగ్ తరంగ్‌లు దీనికి భిన్నంగా స్పందిస్తున్నారు. 'ఫిట్‌నెస్ కోసం మాత్రమే కాదు.. ఫ్రెండ్‌షిప్ కోసం కూడా' అని చెబుతున్నారు. జిమ్‌లో కేవలం చెమటలు కక్కడమే కాదు.. చనువుగా మాటలూ కలుపుతున్నారు. కండలు మాత్రమే కాదు.. నెట్‌వర్క్ కనెక్షన్లూ పెంచుకుంటున్నారు. 'ఫిట్‌నెస్.. ఫ్లెక్సింగ్.. ఫ్రెండ్‌షిప్' అన్నీ కలిపి జెన్ జెడ్ కొత్త ట్రెండ్‌ను ఫాలో అవుతున్నది. ఆన్‌లైన్‌లో దొరికే దోస్తుల కన్నా.. జిమ్‌లో కలిసే ఫ్రెండ్ బెస్ట్ అంటున్నది నేటి తరం. ఇతర వేదికల్లో పరిచయాలైన తర్వాత.. అభిరుచులు కలిస్తేనే స్నేహం చిగురించే అవకాశాలు ఉంటాయి. అదే జిమ్ స్నేహాల్లో అందరి కామన్ మంత్రం ఫిట్‌నెస్. అభిరుచులు కలిసిన తర్వాతఅభిప్రాయాలు కలవడం ఎంతసేపు? అందుకే, జిమ్ స్నేహాలు ఇటీవల తెగ వర్కవుట్ అవుతున్నాయని పలు డేటింగ్ యాప్‌లు నిర్వహించిన సర్వేల్లో తేటతెల్లమైంది. డేటింగ్ యాప్ బంబుల్ 'ఫిట్‌నెస్ సెంట్రిక్ డేట్స్' కోసం క్యాంపెయిన్లు కూడా మొదలుపెట్టింది. వీళ్లు నిర్వహించిన ఓ సర్వేలో 52 శాతం జెన్ జెడ్ ఇండియన్ సింగిల్స్.. ఫిట్‌నెస్ సెంట్రిక్ డేట్‌కి ఆసక్తి చూపిస్తు న్నారట. 95 శాతం మంది 'స్పోర్ట్స్ ఫస్ట్ డేట్'కి ఓటేస్తున్నారట. తమ పార్ట్‌నర్‌కు గానీ, ఫ్రెండ్‌కు గానీ ఆటలపై మోజు లేకుంటే 44 శాతం మంది వారితో 'డీల్ బ్రేకప్' అని నిర్మొహమాటంగా చెప్పేస్తున్నారట. అంతేకాదు, వర్కవుట్ ప్లేస్‌లో చిగురించిన స్నేహాలు.. యువతను జిమ్‌కు ఉత్సాహంగా వెళ్లడానికి ప్రేరణగా నిలుస్తున్నాయట కూడా!

**కొంగుముడి దాకా..:** 2024లో స్పోర్ట్ అండ్ ఫిట్‌నెస్ యాప్ స్ట్రావా విడుదల చేసిన 'ఇయర్ ఇన్ స్పోర్ట్' సర్వే రిపోర్ట్ ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. ఈ సర్వేలో పాల్గొన్నవారిలో 58 శాతం మంది తమకు జిమ్‌లో కొత్త ఫ్రెండ్ కలిశారని చెప్పుకొచ్చారు. ఇక ప్రతి ఐదుగురిలో ఒకరు తమ వర్కవుట్ ఫ్రెండ్‌తో డేటింగ్‌కు కూడా వెళ్తున్నారని వెల్లడైంది. వీరిలో కొందరు కొంగుముడి కూడా వేసుకుంటున్నారట. పబ్ కన్నా.. జిమ్‌లో ఏర్పడే పరిచయాలు సురక్షితం, సున్నితం, ఉపయోగకరం అని ఈ జనరేషన్ భావిస్తున్నది. జిమ్‌లు కొందరికి డేటింగ్‌కు దారి చూపితే..

మరికొందరికి కెరీర్ నెట్‌వర్కింగ్ హబ్‌లా పనిచేస్తున్నాయి. 'నా జిమ్ ఫ్రెండ్ ద్వారా నాకు జాబ్ రిఫరల్ కూడా వచ్చింది' అని హ్యాపీగా పోస్టు చేస్తున్నారు పలువురు.

**సోషల్ క్లబ్స్‌గా..:** నయా జనరేషన్ ఆసక్తులను గమనించిన జిమ్ నిర్వాహకులు తమ కార్యకలాపాల్లో మార్పులు తీసుకొస్తున్నారు. కల్ట్‌ఫిట్ లాంటి సంస్థలు క్లయింట్స్ కోసం గ్రూప్ వర్కవుట్స్ అందిస్తున్నాయి. మైక్రో ఈవెంట్లు, జాయింట్ వర్కవుట్స్, టీమ్ బేస్డ్ ఇలా రకరకాల చాలెంజెస్‌ని పరిచయం చేస్తున్నాయి. జిమ్‌లో చిగురించిన బంధాలుమరింత బలపడటానికి క్రాఫ్ట్ వర్క్‌షాప్స్, మారథాన్స్, పెయింటింగ్ సెషన్స్ కూడా నిర్వహిస్తున్నాయి. అందుకే, జిమ్ అంటే తమకు రొటీన్ కాదనీ, రిలేషన్స్‌కు వారధి అని భావిస్తున్నారు యువతీయువకులు. కలిసి వర్కవుట్ అయినప్పుడు కలిసి జీవించేం దుకు ఇష్టపడుతున్నారు. ట్రెడ్‌మిల్‌పై పరుగులు తీస్తూ.. ట్రెండింగ్‌గా పార్ట్‌నర్‌ని వెతుక్కుంటు న్నారు. మొత్తంగా జిమ్ బాట పట్టినవారు ఫిట్‌నెస్ సంపాదించుకోవడంతో పాటు బోనస్‌గా సామాజికంగా యాక్టివ్‌గా మారుతున్నారు. ఈ ట్రెండ్‌ను మనమూ స్వాగతిద్దాం!!

# కృత్రిమ మేధతో శాస్త్ర సాంకేతిక అభివృద్ధి




## ఘనంగా గీతాంజలి కాలేజీ ఆఫ్ ఫార్మసీ స్నాతకోత్సవం

**కీసర, ఆగస్టు 21,(తెలంగాణ దిశ) :** ప్రస్తుతం ప్రపంచంలో కృత్రిమ మేధ వినియోగంతో శాస్త్ర సాంకేతిక అభివృద్ధి జరుగుతుందని ఏఐ సొల్యూషన్స్, కాగ్నిటివ్ ఇంజనీరింగ్ ఎట్ సెంటిఫిక్ ఎంటర్ ప్రైజెస్ వైస్ ప్రెసిడెంట్ సూర్యప్రభ వడ్లమాని అన్నారు. గీతాంజలి కాలేజీ ఆఫ్ ఫార్మసీలో బి.ఫార్మసీ 15వ, ఫార్మ్.డి7వ విద్యార్థుల స్నాతకోత్సవం కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యప్రభ వడ్లమాని విద్యార్థులను అభినందించారు. పట్టభద్రులైన విద్యార్థులకు స్నాతక పట్టాలను అందజేశారు. కళాశాల చైర్మన్ జిఆర్. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం అత్యంత వేగంగా మారుతున్న సమయమని అన్నారు. విద్యార్థులు సాధించిన విజయాలు మాత్రమే కాక ఎదుర్కొన్న వైఫల్యాలు నుంచి కూడా పాఠాలు నేర్చుకుని సమాజానికి ఉపయోగపడే అవిష్కరణలు చేయాలని సూచించారు. వైస్ చైర్మన్ ఆర్. హరిష్ చంద్రారెడ్డి విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో విద్యార్థులు రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మేనేజ్‌మెంట్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెలయ తప్పుతోంది..

యువత గుండెలయ తప్పుతోంది. మూడు పదుల వయస్సు లోనే గుండెపోటు రావడం కలవరానికి గురిచేస్తోంది. మేడ్చల్ – మల్కాజిగిరిలో పదిహేను రోజుల వ్యవధిలోనే ముగ్గురు ఇంజినీరింగ్ విద్యార్థులు క్రికెట్ ఆడుతూ గుండెపోటుకు గురవ్వడం.. వారి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చింది. యువకుల గుండెలు ఒక్కసారి ఆగిపోయి మృత్యువాత పడటం చర్చనీయాంశంగా మారింది. చిన్న వయస్సులో గుండెపోటు రావడానికి కారణం మన జీవనశైలి, ఆహారపు అలవాట్లేనని, విపరీతమైన ఒత్తిడి (స్ట్రెస్), కలుషిత నీరు, గాలి, ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యపానం ప్రధాన కారణాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన యువకుడు (32) స్నేహితులతో కలిసి కీసర మండలం రాంపల్లి దాయరలోని త్యాగి స్పోర్ట్స్ వెన్యూ గ్రౌండ్‌లో క్రికెట్ ఆడేందుకు (ఈ నెల 20న) వచ్చాడు. క్రికెట్ ఆడుతుండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. గమనించిన అతని స్నేహితులు అంబులెన్స్ సహాయంతో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలపడంతో పోలీసులకు సమాచారం అందించారు.

**సీఎంఆర్‌లో ఇద్దరు విద్యార్థులు..:** మేడ్చల్‌లోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ఈ నెల 4న వినయ్ అనే విద్యార్థి గుండెపోటుతో మృతి చెందాడు. స్నేహితులతో కలిసి సాయంత్రం కళాశాల మైదానంలో క్రికెట్ ఆడుతున్నాడు. మైదానంలో ఫీల్డింగ్ చేస్తుండగా, గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకులాడు. స్నేహితులు ఆసుపత్రికి తీసుకువెళ్లగా పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 8న సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాలలో సీఎస్ఈ చెందిన సుమంత్‌కు కళాశాలకు రాగానే ఛాతిలో నొప్పి వచ్చింది. కళాశాల సిబ్బంది, స్నేహి తుల సహాయంతో సుమంత్‌ను సమీపంలోని ఆస్పత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు సుమంత్‌కు వైద్యం చేసి, బాగానే ఉందని వెళ్లవచ్చన పంపించారు. మళ్లీ మధ్యాహ్నం సుమంత్ కు తీవ్రమైన గుండె నొప్పి రావడంతో తిరిగి మళ్లీ హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు. చికిత్స అందిస్తుండగా మృతిచెందాడు.

**కారణాలివే..:** చిన్న వయస్సులో గుండెపోటుకు గురవడానికి వైద్యులు అనేక కారణాలు చెబుతున్నారు. బీజీ బీజీ జీవితాల కారణంగా శారీరక శ్రమ కరువైపోతున్నది. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే శారీరకశ్రమ ఉండాలన్నది గ్రహించాలి. కరోనరీ హార్ట్ సంబంధిత మరణాల్లో దాదాపు 35 శాతం శారీరకశ్రమ లేకపోవడం వల్లనే అంచనా వేస్తున్నారు. చదువులో తీవ్రమైన ఒత్తిడికి (స్ట్రెస్) గురవడం. ఫాస్ట్ ఫుడ్, రక్తంలో చెడు కొలస్ట్రాల్ ఎక్కువగా ఉండటం. రెండు పదుల వయస్సులోనే మధుమేహం వ్యాధి వచ్చిన గుర్తించకపోవడం. శరీరం అధిక బరువు కారణంగా ధమనుల్లో కొవ్వు పదార్థాలు పేరుకుపోయేందుకు దారి తీస్తుంది. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు దెబ్బతిన్నట్లయితే అది గుండెపోటుకు దారి తీయవచ్చు. తల్లిదండ్రులకు గుండె జబ్బులు ఉంటే, వారి పిల్లలకు చిన్నవయస్సులోనే గుండె జబ్బుల బారిన పడే అవకాశం ఉంది. వాతావరణ కాలుష్యం కూడా గుండె జబ్బులకు దారితీస్తుంది. స్మోకింగ్, ఆల్కహాల్ సేవించడం వల్ల కూడా రావచ్చు. సిగరేట్ స్మోకింగ్ అలవాటు ఇటీవల ఎక్కువైంది. ఫ్యాషన్‌గా యువకులు సిగరెట్ స్మోకింగ్ చేస్తూ.. తమ ఆరోగ్యాన్ని ప్రమాదంలో నెట్టేసుకుంటున్నారు. సిగరెట్‌లో ఉండే రసాయనాలు రక్తాన్ని చిక్కగా చేస్తాయి. అలా చిక్కగా మారడం వలన సిరలు, దమనుల లోపలి గోడల్లో గడ్డలు ఏర్పడతాయి. సిరలు, ధమనుల్లో గడ్డకట్టి రక్త ప్రవాహాన్ని అడ్డుకోవడం వలన గుండెపోటు ప్రమాదం పెరుగుతోంది.

**ఇవి పాటిస్తే మేలు..:** గుండె జబ్బుల బారిన పడకుండా ఉండాలంటే జీవన శైలిని మార్చుకోవాలి. పనిలో ఒత్తిడి తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. యోగా, ధ్యానం వంటి వాటి పై దృష్టి సారించాలి. శారీరక శ్రమ కలిగేలా రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్, వ్యాయామం చేయాలి. తల్లిదండ్రులకు గుండె జబ్బులు ఉన్నవారు 30 ఏళ్లు దాటిన తర్వాత హార్ట్ చెకప్ తరచూ చేయించుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి, ఫాస్ట్ ఫుడ్, నూనె ఎక్కువగా వినియోగించిన ఆహారం తీసుకోరాదు.



# ప్రైవేట్ సైన్యం మధ్యలో జగన్..!

**నెల్లూరు,తెలంగాణ దిశ :** జన్మోహన్ రెడ్డి భద్రతపై కీలక నిర్ణయం తీసుకున్నారా? ప్రైవేటు టీం తో సెక్యూరిటీ నియామకం జరిగిందా? ఓ 40 మంది టీం ఇకనుంచి భద్రత కల్పించనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. దీంతో ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ పరంగా సరైన భద్రత కల్పించడం లేదు. దీనిపై జగన్మోహన్ రెడ్డి న్యాయ పోరాటం చేస్తున్నారు కూడా. అయితే తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆర్మీలో రిటైర్ అయిన వారితో కూడిన బృందాన్ని భద్రత కోసం వినియోగించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఓ 40 మందిని ఎంపిక చేస్తారని.. ఈనెల 6న కర్నూలు జిల్లా డోన్ టూర్ లో వారు విధుల్లో చేరనున్నట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో జగన్ భద్రత కోసం వేలాది మంది పోలీసులను వినియోగించుకునే వారన్న విమర్శ ఉంది. జగన్ జిల్లాల పర్యటనకు వెళ్ళినప్పుడు కూడా పోలీసులు భారీగా మోహరించేవారు. అప్పట్లో పోలీస్ సేవలను దుర్వినియోగం చేశారన్న విమర్శలను జగన్మోహన్ రెడ్డి మూటగట్టుకున్నారు.

అయితే ఏపీలో అధికారం కోల్పోయేసరికి జగన్మోహన్ రెడ్డికి భద్రత తగ్గించింది ఏపీ ప్రభుత్వం. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకపోవడంతో ఓ సామాన్య ఎమ్మెల్యే గానే ఆయనకు రక్షణ ఉంది. అయితే ఓ మాజీ ముఖ్యమంత్రిగా, ఒక పార్టీ అధినేతగా సరైన భద్రత కల్పిస్తూ వస్తున్నారు. అయితే ఈ భద్రత తనకు ఎంత మాత్రం చాలడం లేదని.. పైగా జిల్లాల పర్యటనలో అపశృతుల చోటు చేసుకున్న దృష్ట్యా భద్రత పెంచాలనిజగన్మోహన్ రెడ్డి కోరుతూ వచ్చారు. అయితే ఇప్పటికే దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తున్నారు. అయితే నిబంధనల మేరకు తాము భద్రత కల్పిస్తున్నామని.. జగన్మోహన్ రెడ్డి విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. ఇటీవల జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటన సమయంలో అపశృతులు దొర్లుతున్నా యి. పార్టీ శ్రేణులు కాన్వాయ్ పై దూసుకు వస్తున్నారు. ఈ క్రమంలో జగన్మోహన్ రెడ్డి అసౌకర్యానికి గురవుతున్నారు. అందుకే ఆర్మీలో రిటైర్మెంట్ తీసుకున్న మెడికల్లాంటి ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఓ 40 మందితో కూడిన బృందాన్ని జగన్మోహన్ రెడ్డి భద్రతకు నియమిం చారు. జగన్ జిల్లాల పర్యటన చేసిన సమయంలో రోప్ వేతోపాటు ఇతరత్రా భద్రత కల్పించనుంది ఈబృందం. ఈనెల 6న డోన్లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కుమారుడు వివాహం జరగనుంది. ఆ కార్యక్రమానికి హాజరుకానున్నారు జగన్మోహన్ రెడ్డి. నాటి నుంచే ఈ ప్రైవేటు సైన్యం జగన్మోహన్ రెడ్డికి భద్రత కల్పించనుంది. త్వరలో జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడుతున్న నేపథ్యంలో ఈ ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జగన్మోహన్ రెడ్డి భద్రతపై పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో సీనియర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఈ ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

## విలీనం ప్రచారంతో విలవిల!

**అదిలాబాద్,తెలంగాణ దిశ :** భారతీయ జనతా పార్టీ తన ప్రాభావాన్ని చాటుకునే ప్రయత్నంలో భాగంగా బీఆర్ఎస్ పై విలీనాస్త్రం సంధించిం ది. పార్టీలో అంతర్గత పోరు, కేసులతో సతమతమవుతూ క్రమక్రమం గా క్షీణిస్తున్న దశలో చేరికల పర్వానికి తెరలేపింది. దక్షిణ తెలంగాణ లోని ఉ మ్మడి మహబూబ్ నగర్ జిల్లాపై కన్నువేసింది. అక్కడ గతంలో క్రియాశీలకంగా వ్యవహరించి, కేసీఆర్ కు బలమైన మద్దతునిచ్చే నాయకత్వంను తమవైపుకు తిప్పుకునేందుకు వేసిన పాచిక పారింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓడిన ఎమ్మెల్యే లను చేర్చుకునేలా వేసిన ప్లాన్ విజయవంతమైంది. పార్టీ అధికారంలో ఉండగానే వీరిని బీజేపీ వైపు ఆకర్షించేందుకు చేసిన ప్రయత్నం చివరి క్షణంలో కేసీఆర్ గండికొట్టిన విషయం తెలిసిందే. కానీ ఆ ఎపిసోడ్ లో ఉన్న అప్పటి ఎమ్మెల్యేలందరూ ప్రస్తుతం మాజీలుగా బీజేపీ కి జై కొట్టడం ఆశ్చర్యానికి దారితీస్తోంది. దక్షిణ తెలంగాణ లోని జిల్లాల్లో గతంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన నాయకులు తమ నివాసాన్ని దాదాపు హైదరాబాద్ కు మార్చుకున్నారు. దీంతో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించలేక, వారు పట్టుకోల్పోయి గత ఎన్నికల్లో ఓటమి చవిచూ శారు. అయితే గత ఒకటిన్నర సంవత్సరాలుగా పార్టీలో అంతర్యుద్ధం, లుకలుకలతో పాటు, కవిత జైలుపాలు కావడం, పార్టీ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడం, వరుస కేసుల్లో పార్టీ పెద్ద నాయకులు విచార ణలు ఎదుర్కోవడం అనే అంశాలతో పాటుపార్టీ బీజేపీ తో విలీనమౌతు న్నది అనే ప్రచారం హోరెత్తింది. జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ముందు చూపు ప్రదర్శించాలనే ఆలోచన చేస్తున్న సమయంలో బీజేపీ లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. తాము పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు అధినాయకుడు కేసీఆర్ దృష్టికి తీసుకువచ్చినా, వారిని కేసీఆర్ ఆపేందుకు ప్రయత్నం చేయలేదంటే పార్టీ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

# హైదరాబాద్‌లో బీదర్ గ్యాంగ్..?

హైదరాబాద్: హైదరాబాద్ నడిబొడ్డున పోలీసులపై కాల్పులు జరిపి తప్పించుకున్న బీదర్ గ్యాంగ్ కోసం వేట కొనసాగుతోంది. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపడుతున్నారు. కాల్పులు జరిపిన నిందితులు బోర్డర్ దాటిపోకుండా కట్టడి చర్యలు చేపట్టారు. ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని చెక్ చేస్తున్నారు. బీదర్ పోలీసులపై బీదర్‌కు చెందిన నిందితులు కాల్పులు జరిపారు. బస్‌లో కాల్పులు జరపడంతో సంచలనంగా మారింది. ఇది వేరే రాష్ట్రానికి చందిన వారు అయినప్పటికి హైదరాబాద్‌లో జరగడంతో తెలంగాణ పోలీసులకు ఈ కేసు ప్రతిష్టాత్మకంగా మారిపోయింది. అందుకే బీదర్ పోలీసుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్న పోలీసులు వారి ఇచ్చిన క్లూస్ ఆధారంగా విచారణ చేపట్టారు. కర్ణాటకలోని బీదర్‌లో ఏటీఎం వాహనంపై కొందరు దుండగులు అటాక్ చేసి నగదు మాయం చేశారు.

అందుకే వారిని పట్టుకునేందుకు బీదర్ పోలీసులు హైదరాబాద్ వచ్చారు. అఫ్జల్ గంజ్‌లోని ఓ ట్రైవెల్స్ ఆఫీస్ వద్ద పోలీసులను చూసిన దుండగులు కాల్పులు జరిపాడు. బీదర్‌లోని శివాజీ చౌక్ మధ్యాహ్నం దోపిడీ జరిగింది. ఓ ఏటిఎంలో నగదు నింపేందుకు

డబ్బులు తీసుకొస్తున్న సిబ్బందిపై ఇదే ముఠా కాల్పులు జరిపి డబ్బులు ఎత్తుకెళ్లింది. అక్కడ ఓ బైక్‌పై పారిపోయారు. ఈ కాల్పుల్లో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. మరో వ్యక్తి కూడా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. అలా బీదర్‌లో చోరీకి పాల్పడిన దుండగులు బైక్‌పై హైదరాబాద్ వచ్చారు.

వారి కదలికలను సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా తెలుసుకున్న పోలీసులు వారంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు తేల్చారు. తీరా వాళ్ల వచ్చి గాలింపు చర్యలు చేపడుతుంటే వారిపైనే కాల్పులు జరిపి రెండు రాష్ట్రాల పోలీసులకకు మోస్ట్ వాటెండ్‌గా మారిపోయారు. ఇదే విషయాన్ని బీదర్ పోలీసుల నుంచి స్టేట్మెంట్ తీసుకున్న హైదరాబాద్ పోలీసులు అణువణువూ గాలిస్తున్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి మాట్లాడుతూ నిందితుల కోసం ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నాలుగు బృందాలు ఫామ్ చేసినట్టు వెల్లడించారు.

అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని గాలిస్తున్నామని అన్నారు. ఆయుధాలు అక్రమంగా అమ్మే వ్యక్తిని పట్టుకొని 24 గంటలు గడవక ముందే ఇలా కాల్పులు జరగడం పోలీసులు హై అలర్ట్ అయ్యారు. నేరేడ్‌మెట్ రాచకొండ కమిషనరేట్ పోలీసులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన హారేకృష్ణ యాదవ్ అనే పాతికేళ్ల కుర్రాడిని అరెస్టు చేశారు. రాంపూర్ బోహాలో ఉ ండే ఈవ్యక్తి ఆరేళ్ల క్రితం హై దరాబాద్ వచ్చాడు. ఇక్కడ సంపాదన ఖర్చులకు సరిపోవడం లేదని మళ్లీ ఊరెళ్లిపోయాడు. అక్కడే ఆయుధాలు విక్రయించే గ్యాంగ్‌తో చేతులు కలిపాడు.

# నెల్లూరు టీడీపీలో తమ్ముళ్ల అసంతృప్తి?

**నెల్లూరు,తెలంగాణ దిశ:** నెల్లూరు టిడిపిలో అసంతృప్తులు ఉన్నాయా? సీనియర్లకు గౌరవంలభించడం లేదా? వైసీపీ నుంచి చేరిన వారి హవా కనిపిస్తో ందా? సీనియర్ నేతల్లో అసంతృప్తికి అదే కారణమా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. 2024 ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో స్పష్టమైన హవా కనబరిచింది టిడిపి కూటమి. పదికి పది స్థానాలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి అండగా నిలిచిన జిల్లా.. యూటర్న్ తీసుకుంది. కనీసం ఉ నికి చాటుకో లేకపోయింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే అంది వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతోంది టిడిపి. ఆ పార్టీ సీనియర్లలో అసంతృప్తి ప్రారంభమైందన్న టాక్ వినిపిస్తోంది. తెలుగు దేశం పార్టీ గెలుపోటములతో సంబంధం లేకుండా.. ఆ పార్టీకి అండగా నిలబడ్డారు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సైతం ఆయన కొనసాగుతూ వచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి సేవలు అందిస్తున్నారు. 2014లో సైతం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఓడిపోయారు. ఎమ్మెల్సీగాఉన్న ఆయనకు మంత్రి పదవి ఇచ్చి గౌరవిం చారు చంద్రబాబు. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం ఎమ్మెల్యేగా గెలిచిన సోమిరెడ్డికి అవకాశం ఇవ్వలేదు. జిల్లా నుంచి నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి లకు మాత్రమే మంత్రి పదవులు ఇచ్చి.. సోమిరెడ్డి విషయంలో ఎటువంటి అవకాశం కల్పించలేదు. మరోవైపు జిల్లాలో ఎంపీ వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట బాగా చెల్లుబాటు అవుతోంది. 2024 ఎన్నికలకు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరారు వేంరెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సరైన గౌరవం దక్కకపోవడంతో వేంరెడ్డి టిడిపిలోకి వచ్చారు. ఆయనకు నెల్లూరు ఎంపీ టికెట్ ఇచ్చారు. ఆయన భార్య ప్రశాంతి రెడ్డికి కోవూరు టికెట్ ఇచ్చారు. వారిద్దరూ గెలవడంతో పాటు జిల్లాలో మిగతా అభ్యర్థుల గెలుపు కోసం పోరాటం చేశారు. జిల్లాలో పదికి పది సీట్లు రావడానికి వేం రెడ్డి కారణం. అందుకే చంద్రబాబు ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే అది టిడిపి శ్రేణులకు మింగుడు పడడం లేదు. ఎన్నికల కు ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరారు ఆనం రామనారాయణరెడ్డి. ఎమ్మెల్యేగా గెలవడంతో ఆయనకు మంత్రి పదవి ఇచ్చారు చంద్రబాబు. ఇంకోవైపు వైసీపీ నుంచి టిడిపిలో చేరిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన మాట సైతం చెల్లుబాటు అవుతుంది. పనులు, నిధుల విషయంలో ఎనలేని ప్రాధాన్యం దక్కుతోంది. సహజంగానే ఇది టిడిపి సీనియర్లకు ఎంత మాత్రం మింగుడు పడడం లేదు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచామని వారు చెబుతున్నారు. కానీ తమను కాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరిన వారికి ప్రాధాన్యం దక్కుతోందని వారు బాధపడుతున్నారు. అయితే ఈ అసంతృప్తి ఎంత దూరం తీసుకెళ్తుందో చూడాలి.

# సీమలో మారుతున్న రాజకీయ పరిస్థితులు..!

**తిరుపతి,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ మళ్లీ పుంజుకుంటున్న ట్లు కనిపిస్తుంది. గత ఎన్నికల్లో కోల్పోయిన స్థానాలను తిరిగి నిలబెట్టుకునే దిశగా ఫ్యాన్ పార్టీ అడుగులు వేస్తుంది. అయితే అన్ని ప్రాంతాల్లో కాదు. ప్రస్తుతం రాయలసీమలో మాత్రం వైసీపీ బలం క్రమంగా పెరుగుతున్నట్లు అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఏడాదిలోనే రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో సీన్ ఛేంజ్ అయినట్లు కనిపిస్తుంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపర్చకపోవడంతో పాటు ఆధిపత్య పోరు రాయలసీమలో నేతల మధ్య ఎక్కువగా కనిపిస్తుంది. అదే కూటమిపార్టీ విజయానికి ఇబ్బందికరంగా మారుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల్లో... రాయలసీమలో నాలుగు జిల్లాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 52 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో నాలుగు జిల్లాల్లో కేవలం ఏడు చోట్ల మాత్రమే గత ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించింది. జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన కడపలోనూ కేవలం మూడు స్థానాల్లోనే గెలిచింది. అనంతపురం జిల్లాలో పద్నాలుగు నియోజకవర్గాలుంటే ఒక్క స్థానంలోనూ గెలవలే దు. కర్నూలు జిల్లాలో పన్నెండు స్థానాల్లో ఉంటే వైసీపీ రెండు స్థానాల్లోనే విజయం సాధించింది. చిత్తూరు జిల్లాలో పద్నాలుగు స్థానాలుంటే కేవలం వైసీపీ రెండు స్థానాలకే పరిమితమయింది. మిగిలిన పన్నెండు స్థానాలను కూటమి గెలుచుకుంది. కూటమి పార్టీలు గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ, జనసేన, బీజేపీ కలసి పోటీ చేయడంతో పాటు అందరూ కలసి సమన్వయంతో పనిచేయడం కూడా గత ఎన్నికల్లో గెలుపునకు కారణంగా చెబుతున్నారు. అయితే మంత్రి పదవుల దగ్గర నుంచి నామినేటెడ్ పోస్టుల వరకూ కూటమి నేతల్లో అసంతృప్తి పెరిగిందంటున్నారు. అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నప్పటికీ నేతల మధ్య కీచులాటలు ప్రతి నియోజకవర్గంలో కనిపిస్తున్నాయి. మూడు పార్టీల నేతలకు నియోజకవర్గాల్లో పొసగడం లేదు. తమ వల్లనే గెలుపు సాధ్యమయిందని నమ్మిన నేతలు ఎన్నికల ఫలితాల తర్వాత తమ వారికి అన్యాయం చేసి వేరే వారికి, ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. అమరావతికి ఇక మంచి రోజులేనట నలభై నియోజక వర్గాల్లో... దీంతో రాయలసీమలోని దాదాపు నలభై నియోజకవర్గాల్లో కూటమి నేతలకు మధ్య యుద్ధం నేరుగానే జరుగుతుంది. ఒకరినొకరు సహకరించుకునే పరిస్థితి కనిపించడం లేదు. తాము సీట్లను త్యాగం చేసి కూటమి పార్టీలకు కట్టబెట్టినా వారు కేర్ చేయడం లేదన్న భావన అన్ని పార్టీల్లో నెలకొంది. దీంతో నియోజకవర్గాల్లో కూటమికి కష్టాలు మొదలయ్యాయంటున్నారు. ఇక ఎమ్మెల్యేలపై కూడా ఏడాది కాలంలోనే వ్యతిరేకత పెరగడం కూడా రాయలసీమలోనే ఎక్కువగా జరుగుతుందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి కలసి రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసినా ఇక్కడ మాత్రం నేతలు ఒకరినొకరు సహకరించుకునే పరిస్థితి లేదని అధికార పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. మరోవైపు జగన్ పట్ల సానుభూతి కూడా క్రమంగా పెరుగుతుండటంతో రాయలసీమలో వైసీపీకి కొంత అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు.

# అమరావతికి మహర్దశ



**అమరావతి,తెలంగాణ దిశ:**ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఖరారయింది. మే 2వ తేదీన ప్రధాని అమరావతి పర్యటనకు వస్తున్నారు. రాజధాని పునర్మిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం కూడా అధికారికంగా ప్రకటిచింది. ప్రధాని సాయంత్రం నాలుగు గంటలకు అమరావతికి చేరుకుని దాదాపు రెండు గంటల పాటు అక్కడే ఉంటారు. అయితే ప్రధాని మోదీ ఈసారి కీలక ప్రకటనలు చేయనున్నారని చెబుతున్నా రు. ఆంధ్రప్రదేశ్ కు గత ఐదేళ్లుగా రాజధాని లేకుండా పోయింది. అమరావతిలో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయి. 2014లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత అమరావతిని రాజధానిగా ఎంపిక చేసిన తర్వాత వచ్చి నాలుగు మాటలు, మూట మట్టి ఇచ్చి, నీళ్లు ఇచ్చిపోయారన్న విమర్శలు అప్పట్లో బలంగానే వినిపించాయి. పరిస్థితులు వేరుగా ఉండటంతో... అయితే 2014 నాటి పరిస్థితులు... 2024 నాటి పరిస్థితులు రాజకీయంగా వేరుగా ఉ న్నాయి. నాడు మోదీకి చంద్రబాబు అవసరం లేదు. నేడు మాత్రం మోదీకి చంద్రబాబు మద్దతు ఖచ్చితంగా ఉండాలి. అందుకే నాడు అమరావతి నిర్మాణానికి పెద్దగా నిధులు కానీ, ప్రకటనలు కానీ చేయకుండా వెళ్లిపోయారని అంటున్నారు. అయితే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పదిహేను వేల కోట్ల రూపాయల రుణాన్ని అప్పుగా ఇవ్వడా నికి కేంద్ర అనుమతి ఇచ్చింది. వరల్డ్ బ్యాంకు, ఆసియన్ డెవలెప్ మెంట్ బ్యాంకు నుంచి కలిపి పదిహేను వేల రూపాయలు, హడ్కో నుంచి మరో పదకొండు వేల కోట్ల రూపాయల రుణాలను తీసుకుని అమరావతి తొలి దశ పనులను వచ్చే నెల 2వ తేదీ నుంచి ప్రారంభి స్తున్నారు. నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు ఖరారయ్యాయి. మోదీ శంకుస్థాపన తర్వాత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, మూడేళ్లలో పనులు పూర్తి చేసి అమరావతికి రూపు రేఖలు తీసుకు రావాలన్నలక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ సమయంలో రాష్ట్రానికి వస్తున్న నరేంద్ర మోదీ ఖచ్చితంగా మంచి సానుకూల ప్రకటన చేస్తారని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ సంస్థల ఏర్పాటుకు ఇప్పటికే అమరావతిలో భూములు కేటాయించారు. వాటి ఏర్పాటు కూడా సత్వరం పూర్తయ్యేలా ప్రధాని ప్రకటన ఉండే అవకాశముంటుందని చెబుతున్నారు. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సాయాన్ని కూడా అందించే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేకపోతున్నారు... ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్ ఖరారయింది. మే2న సాయంత్రం నాలుగు గంటలకు అమరావతి పునర్మిర్మాణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. పదిహేను నిమిషాల పాటు రోడ్ షో ఉంటుంది. తర్వాత బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ఇందుకోసం సచివాలయం వెనక భారీ వేదికను సిద్ధం చేశారు. మూడు గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు హెలికాప్ట్ లో అమరావతికి చేరుకుంటారు. అనంతరం 1.1 కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహిస్తారు. తర్వాత అమరావతి పెవిలియన్ ను సందర్శించి సాయంత్రం ఐదు గంటల వరకూ సభలో ప్రసంగించి తిరిగి ఢిల్లీకి బయలుదేరిసుమారు 5 లక్షల మంది ప్రజలు ప్రధాని సభకు వస్తారని అంచనా వేస్తున్నారు. దానికి తగినట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయ న్నారు మంత్రి నారాయణ. ఇ 11,ఇ13,ఇ 15 రోడ్లతో పాటు సీడ్ యాక్సిస్ రోడ్డు నుంచి రాకపోకలు జరుగుతాయి. ఇప్పటికే పోలీస్ శాఖ రోడ్లు పరిశీలించి గుంతలు పూడ్చాలని సూచించింది.. ప్రధాని సభకు వచ్చే వాహనాల కోసం మొత్తం 11 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటుచేస్తున్నారు. మొత్తం 8 రోడ్ల ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చుమంగళగిరి నుంచి రెండు రోడ్లు. తాడేపల్లి నుంచి ఒకటి,వెస్ట్ బైపాస్ నుంచి ఒకటి, ప్రకాశం బ్యారేజి నుంచి రెండు, తాడికొండ నుంచి ఒకటి, హరిశ్చంద్రాపురం నుంచి ఒక రోడ్డు ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ జామ్ కు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని పోలీస్ శాఖ తెలిపింది. పోలీస్ శాఖ సూచనల మేరకు రెండు రోజుల్లోగా రోడ్లన్ని సరిచేయాలని సీఆర్డీఏ అధికారులకు ఆదేశించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఈ స్వల్ప మార్పులు మినహా ప్రధాని మోదీ అమరావతి పర్యటన లో ఎలాంటి చేంజెస్ ఉండవని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## కోలూర్‌లో రూ. 2 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో గ్రావెల్ రోడ్డు పనులకు భూమి పూజ



**నిర్మల్,తెలంగాణ దిశ:** తానూర్ మండలంలోని కోలూర్ గ్రామంలో రూ. 2లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన గ్రావెల్ రహదారి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజి ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజి సర్పంచ్ కాంతల చంద్రకళ శ్రీని వాస్ రెడ్డి, ఇతర స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలోని పోచ్చమ్మ ఆలయం నుంచి కళ్యాణి వ్యవసాయ రహదారి వరకు ఈ రహదారి నిర్మించనున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సితక్క, మాజి ఎమ్మెల్యే విఠల్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. రహదారి నిర్మాణంతో రైతుల రాకపోకలకు గలఅడ్డంకులు తొలగిపోతాయని, వ్యవసాయ భూములకు సులభంగా చేరుకోగలుగుతారని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.

ఈకార్యక్రమంలో మాజి సర్పంచ్ తులసిరాం, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు కె.సురేష్ పటేల్,ధర్మేందర్, వార్డు సభ్యుడు సలీం, నాయకులు నర్సారెడ్డి, ఎం. భూమన్న, అహ్మద్, సాయినాథ్, కె. సాయినాథ్, బి. రాజు తదితరులు పాల్గొన్నారు.



## అంతరిక్షంలోకి చైనా మహిళా వ్యోమగామిని

చైనాతమ దేశం తరపున ఓమహిళా వ్యోమగామిని తొలిసారి అంతరిక్షంలోకి పంపింది. తాజాగా గన్స్‌ప్రావిన్స్‌లోని జియూక్వియాన్ స్పేస్ సెంటర్‌నుంచి షెంఝూ–19 మిషన్‌లోభాగంగా నేడు ముగ్గురు యువ వ్యోమగాములను అంతరిక్ష కేంద్రం తియాంగాంగ్‌కు తరలించింది. ఇందుకోసం లాంగ్‌మార్చ్–2ఎఫ్ అనే భారీరాకెట్‌ను వాడారు. వ్యోమ గాముల్లో 34ఏళ్ల మహిళా స్పేస్ ఫ్లైట్ ఇంజినీర్ వాంగ్ హావూజె కూడా ఉన్నారు. దాదాపు ఆరు గంటల పాటు ప్రయాణించిన వారు స్పేస్ స్టేషన్‌కు చేరుకొన్నారు. వీరు ప్రయాణించిన స్పేస్‌షిప్ అంతరిక్ష కేంద్రం కోర్‌మాడ్యూల్ తియాన్హేతో అనుసంధా నమైంది. ఈ ముగ్గురు వ్యోమగాములు ఆరు నెలలపాటు అక్కడే ఉండి వివిధ ప్రయోగాలను, స్పేస్‌వాక్‌ను నిర్వహిస్తారు. దీనినుంచి వచ్చిన అనుభవంతో 2030 నాటికి చంద్రుడి పైకి యాత్రను చేపడ తారు.

# వడ్డీరేట్లు తగ్గితేనే వృద్ధి..!

ముంబై, : వచ్చే నెలలో జరిగే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపోరేటును పావు శాతమైనా (25బేసిస్ పాయింట్లు) తగ్గించాల్సిన అవసరం ఉన్నదని డ్యూషే బ్యాంక్ విశ్లేషకులు చెప్తున్నారు. వడ్డీరేట్ల కోతల్ని ఆలస్యం చేసినకొద్దీ దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టమేనని వారు అభిప్రాయపడ్డారు.

ఈ క్రమంలోనే ఇప్పటికైనా రెపోరేటును తగ్గించకపోతే మున్ముందు జీడీపీ వృద్ధిరేటును మరింతగా త్యాగం చేసినట్టవుతుందని వ్యాఖ్యానించడం గమనార్హం. 'రాబోయే ఫిబ్రవరి, ఏప్రిల్ ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును 0.25 శాతం చొప్పున ఆర్బీఐ తగ్గిస్తుందని మేము భావిస్తున్నాం. ఈ ఏడాది ప్రథమార్థంలో రెపోరేటు 6 శాతానికి దిగొస్తుందని ఆశిస్తున్నాం' అన్నారు. వడ్డీరేట్ల కోతలు ప్రభావం చూపాలంటే భారత్‌లో 9 నెలలు పడుతుందని, ఫిబ్రవరి సమీక్షలో కోతలకు శ్రీకారం చుడితే ఆర్బీఐ సరైన నిర్ణయం తీసుకున్నట్టవుతుందని పేర్కొన్నారు.

**దాదాపు రెండేండ్లుగా..:** 'గత ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో వరుసగా గడిచిన 11ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు ఎక్కడి వక్కడే ఉన్నాయి. దీంతో దేశ జీడీపీ వృద్ధిరేటు చాలాచాలా క్షీణించిం ది. దీంతో ఇప్పుడు కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా నాయకత్వంలో జ





రిగే తొలి ద్రవ్యసమీక్షలోనైనా వడ్డీరేట్లు తగ్గుతాయని అంతా ఎదురు చూస్తున్నారు' అని డ్యూషే బ్యాంక్ అనలిస్టులు చెప్పారు. రెండేండ్లపాటు వడ్డీరేట్లనుయథాతథంగానే ఉంచడం చిన్న విషయమేమీ కాదని తాజా నివేదికలో వ్యాఖ్యానించారు. కాబట్టి రెపోరేటు అరశాతం (50 బేసిస్ పాయింట్లు) తగ్గడం అవసరమ న్నారు. గత ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ 1 శాతం మేర వడ్డీరేట్లను తగ్గించిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. కాగా, గత నెల డిసెంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 5.22 శాతానికి తగ్గింది. అంతకుముందు నెలలో ఇది 5.48 శాతంగా ఉన్నది. ఇక ఈ ఏడాది జనవరి–జూన్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు ఇంకా తగ్గి 4.30 శాతానికి రావచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

**రూపీ పతనం దెబ్బ:** ఆర్బీఐవడ్డీరేట్లను తగ్గించడానికి రూపాయి క్షీణత ఇప్పుడు ప్రధాన అడ్డంకిగా మారుతున్నది. సోమవారం దాదాపు రెండేండ్లలో ఎన్నడూలేనంతగా దేశీయ కరెన్సీ పతనమైన విషయం తెలిసిందే. డాలర్‌తో పోల్చితే రూపీ మారకం విలువ ఏకంగా ఆ ఒక్కరోజే 66 పైసలు పడిపోయి 86.70 వద్ద స్థిరపడింది. ఈ క్రమంలో దిగజారుతున్న రూపాయి విలువ.. దిగుమతుల్ని భారం చేసి దేశంలో ద్రవ్యోల్బణాన్ని ఎగదోసే ప్రమాదం కనిపిస్తున్నది. ఇదే జరిగితే ఆర్బీఐ వడ్డీరేట్ల కోతలకు బ్రేకులు పడ్డట్లేనంటున్నారు. ఇక గత ఏడాది సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధిరేటు 5.4శాతానికి పరిమితమైంది. ఇది దాదాపు రెండేండ్లలో కనిష్ఠ స్థాయి. మొత్తానికి ఆర్బీఐ ద్రవ్యసమీక్షలో ఎలాంటి నిర్ణయం ఉంటుందన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ముఖ్యంగాఆటో,రియల్టీ, బ్యాంకింగ్ రంగాల వృద్ధి వడ్డీరేట్లపైనే ఉండటంతో ఆయా రంగాల నుంచి వడ్డీతగ్గింపుల డిమా ండ్ జోరుగా వినిపిస్తున్నది. 2023లో చివరిసారిగా రెపోరేటును ఆర్బీఐ 6.50 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. అప్పట్నుంచి ద్రవ్యోల్బణం అదుపు పేరుతో దాన్ని అక్కడే ఉంచింది.

# హస్కీ వాయిస్‌తో.. బుట్టలో పడేస్తారు!



శ్రీకాకుళం జిల్లా పాతపట్నానికి చెందిన రామారావు అనే వ్యక్తిని హనీ ట్రాప్ చేసి, నగదు దోచేసిన ఘటనలో ఐదుగురిని భీమిలి పోలీసులు అరెస్ట్ చేశారు. అమ్మాయిలపేరుతో వలవేయడం, బెదిరింపులకు పాల్పడడం, దాడి చేయడం హనీ ట్రాప్ కేసుల్లో ఇరికించడం వీరి అసలు లక్ష్యం. కొన్ని రోజుల క్రితమే వైజాగ్‌లో హనీ ట్రాప్ కేసులో పలువురిని అరెస్ట్ చేశారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లాకు చెందిన బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు తాజాగా నిందితుల ను అరెస్ట్ చేశారు. ఈమధ్య కాలంలో హనీ ట్రాప్ కేసులు మళ్లీ వె లుగులోకి వస్తున్నాయి. మొదట ఓమహిళతో ఫోన్ చేయించి.. మాయ మాటలు చెప్పి తమ వైపుకు తిప్పుకుంటారు. ఆ తర్వాత తమను ఓ చోటుకి రమ్మని, వారిపై దాడి చేసి,ఉన్నదంతా కాజేస్తారు. అదే తరహాలో శ్రీకాకుళం జిల్లాలోనూ ఈ మధ్య ఓ కేసు బయటపడింది.

**తీయటి మాటలతో వివాహిత వల..:** కంచరపాలేనికి చెందినఓ వివాహిత, సురేశ్, చక్రధర్, వెంకటేశ్,విజయనగరానికి చెందిన లక్ష్మణ్‌తో పాటుమరో ఇద్దరు కలిసి ఓ ముఠాగా ఏర్పడి హనీ ట్రాప్ చేయడం ఆరంభించారు. అలాపక్కా ప్లాన్ చేసి పాతపట్నానికి చెందిన రామారావును లక్ష్యంగా చేసుకున్నారు.

అలా జనవరి 18వతేదీన ఆ యువతి రామారావుకు ఫోన్ చేసి, ఆకట్టుకునే మాటలతో తనవైపుకు తిప్పుకుంది. తాను జనవరి 19వ తేదీన విశాఖకు వస్తానని, ఆ రోజు ఇద్దరం కలుసుకుందామని చెప్పడంతో..అప్పటికే ఆమె మాయ మాటలు నమ్మి మత్తులో ఉన్న రామారావు ఓకే చెప్పేశాడు.

**అమ్మాయి పిలిచిందని వెళ్తే..:** చెప్పినట్టుగానే ఆ యువతి ఆ రోజు రామారావుకు ఫోన్ చేసింది. అప్పుడే తన కుమార్తెను బోయిపాలెం వద్ద హాస్టల్‌లో దింపేసి వెళ్లిపోతున్న రామారావు.. యువతి చెప్పిన తగరపువలస సమీపంలోనిసంగివలస మూడుగుళ్ల అమ్మవారి ఆలయం వద్దకు వెళ్లాడు.అంతలోనే అక్కడికి వచ్చిన నలుగురు వ్యక్తులు అతన్ని కిడ్నాప్ చేసి దాకమర్రిలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి దాదాపు 50వేలు, ఏటీఎం కార్డులు లాక్కున్నారు.

ఆతర్వాత రోజువారు అతని బ్యాంకు ఖాతా నుంచి 7వేలు కాజేశారు. దీంతోతన నగదు మాయంపై బాధితుడైన రామారావు భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తనకు జరిగిన విషయాన్ని మొత్తం తెలియజేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేపట్టారు. అలాఈకేసులో పోలీసులు ఎట్టకేలకు అయిదుగురిని అరెస్టు చేశారు. ఈ కేసులో నిందిలైన మరో ఇద్దరి కోసం గాలిస్తున్నట్టు సమాచారం. అయితే ఇంతకీ ఆయువతి ఇప్పటివరకు ఎంత మందిని మోసం చేసింది అన్నపలు విషయాలపై త్వరలోనే క్లారిటీ రానుంది.

# ఎయిర్ పోర్టులలో కాఫీ, సమోసా ఏటీఎంలు



విమాన ప్రయాణీకులకు మోడీ సర్కార్ భారీ కానుక ఇవ్వనుంది. ఎయిర్‌పోర్టులో విమాన ప్రయాణికులకు తక్కువ ధరకే ఆహారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుంది. ప్రయాణికుల బడ్జెట్‌కు తగ్గట్టుగాస్నాక్స్,టీ, కాఫీ, నీరు విమానాశ్రయంలో అందుబాటులో ఉంటాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వర్గాల నుండి అందిన సమాచారం ప్రకారం.. విమానాశ్రయంలో 'కియోస్క్'లను ప్రారంభించేందుకు మోదీ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పుడు ప్రయాణికులు దేశంలోని విమానాశ్రయాల్లో టీ, సమోసా, అల్పాహారం, ఇతర ఆహార పదార్థాలను తక్కవ ధరలకు పొందగలుగుతారు. విమానాశ్రయాలలో ఆహారం,పానీయాల ధరలు సాధారణంగా చాలా ఎక్కువగా ఉంటాయి.. అయితే ప్రభుత్వం ఇప్పుడు దానిని అందుబాటులోకి తీసుకురావడానికి కొత్త పథకాన్ని రూపొందించింది. ఈ పథకం కింద ప్రయాణీకులకు 60–70 శాతం తక్కువ ధరలకు ఆహారం, పానీయాలు లభిస్తాయి. దీని లక్ష్యం ప్రయాణీకులకు ఖరీదైన ఆహారం నుండి ఉపశమనం కలిగించడమని ప్రభుత్వ ప్రతినిధులు చెబుతున్నారు. ఎకానమీ జోన్ పరిధిలోని విమానాశ్రయాలలో తక్కువ రేట్లకు టీ, నీరు, అల్పాహారం, సమోసా, ఇతర ఆహార పదార్థాలను పొందుతారు. ఉదాహరణకు, ప్రస్తుతం విమానాశ్రయాల్లో టీ ధర రూ.125 నుంచి రూ.200 వరకుఉండగా, ఎకానమీ జోన్‌లో అదే టీ రూ.50 నుంచి 60కి మాత్రమే అందుబాటులో ఉంటుంది. అదేవిధంగా సమోసాలు, బిస్కెట్లు, ఇతర చిరుతిళ్లు కూడా 60–70శాతం తక్కువ ధరకే లభిస్తాయి.ఈ పథకం కింద విమానాశ్రయంలో కౌంటర్ సిస్టమ్ ఉంటుంది. ఇక్కడ ప్రయాణికులు తమకు ఇష్టమైన వస్తువులను స్వయంగాఎంచుకోవచ్చు. అయితే, విమానాశ్రయంలో సీటింగ్ ఏర్పాటు ఉండదు, అంటే ప్రయాణీకులు ఇక్కడ నుండి కొనుగోలు చేసిన వస్తువులను ప్యాక్ చేసి "ఆన్ ది గో" తీసుకోవచ్చు.

# బెదిరింపులను ఉపేక్షిస్తే ప్రమాదమే..!


గుర్తు తెలియని ఆగంతకుల నుండి మన విమా నాలకు ఒక్కసారిగా బాంబులున్నాయని బెదిరింపుకాల్స్ అదేపనిగా వస్తూ ఉండటంతో ప్రయా ణికులూ,వారి బంధుమిత్రులు, విమానయాన సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ బెదిరింపు కాల్స్‌నుఫేక్ కాల్స్‌గా భావించి నిర్లక్ష్యమూ చేయలేం అదే విధంగా పట్టించుకోకుండా ఉండలేం. ఇది ప్రయాణికు లభద్రతకూ,ప్రాణాలకు సంబంధించినది. ఇలా మన విమాన వ్యవస్థల కు సవాల్ విసురుతున్న శక్తులను మన పోలీసులు పసిగట్టి త్వరగా వారి ఆచూకీ కనుక్కోవాలి. ఇవి కేవలం ఆకతాయి చేష్టలుగా కనిపిం చడం లేదు. మన ప్రభుత్వాన్ని అస్థిరపరిచే, చికాకు పరిచే దుశ్చర్యలే.

ఈ దుండగులు స్వదేశీయులైనా, విదేశీయులైనా ఈ విషయంలో ఉపేక్ష కూడదు. ఈ సవాల్ మన పాలనా యంత్రాంగం చురుకుతనానికి, రక్షణ సిబ్బంది సామర్థ్యానికి అగ్ని పరీక్షగా భావించాలి. ఒకటి రెండు బెదిరింపు కాల్స్ కావు... వందలాదిగా ఫేక్ బెదిరింపు కాల్స్ రావటం అందర్నీ కలవరపాటుకు గురి చేస్తోంది. పౌర విమానయానరంగం ఇప్పటికే వణికిపోతుండగా, ఒక్కరోజే యాభై బెదిరింపు కాల్స్ రావడం తో పరిస్థితి మరింత తీవ్రమైంది. బాంబు బెదిరింపు కాల్స్ చేసినవారిని వదిలేది లేదని, వారికి జీవిత ఖైదు విధించేలా కఠిన చట్టాలు చేస్తామని, మన ప్రభుత్వం తరపున కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు గట్టిగా చెప్పారు. ఒకపక్కన మన పోలీసులు కేసులు బుక్ చేస్తున్నా వారు బెదరడం లేదు. అంటే, బహుశా వారు శిక్షణ పొందిన తీవ్రవాదులై ఉంటారు. ఏది ఏమైనా వారి బెదిరింపులను తేలికగా తీ సుకోలేం.





# పారిశ్రామికోత్పత్తి పడక!



న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందన్న కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రగల్భాలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. దేశ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామిక రంగం ఉత్పత్తిలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. అధిక ధరలతో ప్రజల ఆదాయాలు సన్నగిల్లడంతో డిమాండ్ దెబ్బతింటోంది. ఫలితంగా కొనుగోళ్లు తగ్గి పారిశ్రామిక ఉత్పత్తి పడకేసింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024–25)లో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) పెరుగుదల 4 శాతానికి పరిమితమయ్యింది. ఇది గడిచిన నాలుగేళ్లలో అత్యల్పం కావడం గమనార్హం. కేంద్ర గణాంకాల శాఖ (ఎన్ఎస్ఓ) సోమవారం ఐఐపి గణాంకాలను విడుదల చేసింది.

ఇందులో ప్రధాన రంగాలన్నీ ఉత్పత్తిలో వెనుకబడిపోయాయి. కోవిడ్ తర్వాత ఇదే తక్కువ వృద్ధి కావడం గమనార్హం. ఇంతక్రితం 2023–24లో ఐఐపి 5.9 శాతం పెరుగుదలను నమోదు చేసింది. 2022–23లో 5.1 శాతం, 2021–22లో 11.4 శాతం వృద్ధి చోటు చేసుకున్నాయి కరోనా సమయం 2020–21లో మైనస్ 8.4 శాతం ప్రతికూల వృద్ధిని చవిచూసింది.

ఆ తర్వాత గతేడాది అత్యల్పంగా పడిపోయింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ముఖ్యంగా తయారీ రంగం అత్యంత పేలవ ప్రదర్శన కనబర్చగా.. మైనింగ్, విద్యుత్ రంగాల ఉత్పత్తి పడకేసింది.

ప్రధాన రంగాల క్షీణత..:

2024–25 ఆర్థిక సంవత్సరం చివరి నెలలోనూ పారిశ్రామికోత్పత్తిలో పెద్ద పురోగతి కానరాలేదు. ఎన్ఎస్ఓ గణంకాల ప్రకారం.. మార్చి నెలలో ఐఐపి 3శాతం పెరుగుదలతో సరిపెట్టుకుంది. 2024 మార్చిలోని 5.5 శాతంతో పోల్చితే దాదాపు సగానికి పడిపోయింది. ఈ ఏడాదిలో 2.7 శాతంతో పోల్చితే స్వల్పంగా పెరిగినప్పటికీ.. ఇది భారత దేశ ఆర్థిక వ్యవస్థకు ఏమాత్రం సరిపోదు. ఇదే సమ యంలో గనుల రంగం 1.3 శాతం వృద్ధిని నమో దు చేయగా.. గడిచిన నెలలో ఏకంగా 0.4 శాతానికి పడకేసింది. విద్యుత్ రంగం గడిచిన మార్చిలో 6.3 శాతానికి పరిమితమయ్యింది. ఈ రంగం గతేడాది ఇదే నెలలో ఏకంగా 8.6 శాతం వృద్ధిని సాధించింది.

కొనలేకపోతున్నారు.. గడిచిన నెలలో వాహనాలు, గృహోపకరణాల లాంటి వినియమ వస్తువుల ఉత్పత్తి 6.6 శాతానికి మందగించింది. ఈ రంగం 2024 ఇదే నెలలో 9.5 శాతం వృద్ధిని సాధించింది.

2025 మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం వృద్ధి 2.4 శాతానికి పడిపోయింది. ఇంతక్రితం ఏడాది ఈ విభాగం ఉత్పత్తి 7 శాతం పెరిగింది. ఈ ఏడాది మార్చిలో కాస్మోటిక్స్, ఆహారం, పానీయాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 4.7 శాతానికి పడిపోయింది. ఇలాంటి సాధారణ అవసరాలకు ఉపయోగించే వస్తువులను కూడా ప్రజలు కొనలేని స్థితికి తగ్గిపోతున్నారని స్పష్టం అవుతోంది.

2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 5.2శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 8.8 శాతంగాఉండగా.. 2025 ఫిబ్రవరిలో 7.4 శాతంగా నమోద య్యింది. కలప, స్టీల్, గ్లాస్, విలువైన లోహాలతో చేసిన తుది వస్తువులకు సంబంధించిన ఇంటర్మీడియట్ గూడ్స్ ఉత్పత్తి 2.3 శాతానికి పడిపోయింది. ఈ విభాగం 2024 ఇదే నెలలో 6.1 శాతం పెరుగుదలను సాధించింది.

## పసిడి ప్రియులకు శుభవార్త తగ్గిన గోల్డ్ రేట్స్



**హైదరాబాద్,తెలంగాణ దిశ:**పసిడి ప్రియులకు శుభవార్త.గత వారం ట్రంప్ సుంకాల కారణంగా బంగారం ధరలు కొండెక్కాయి. రికార్డ్ స్థాయిలో బంగారం ధరలు పెరిగాయి. శ్రావణమాసంలో ధరలు పెరగడంతో కొనుగోలుదారులు హడలెత్తిపోయారు. ఈ వారం కూడా ధరలు మరింత పెరగొచ్చన్న నిపుణుల హెచ్చరికలతో బెంబేలెత్తిపోయారు. కానీ ఈ వారం మాత్రం కాస్తా ధరలు ఉపశమనం కలిగించాయి. తులం బంగారం ధర రూ.760 తగ్గింది. ఇకవెండి ధరలు కూడా ఉపశమనం కలి గిసున్నాయి.24 క్యారెట్ల గ్రాము బంగారం ధర 760 రూపాయలు తగ్గి.. రూ.1,02, 280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర 700 రూపాయిలు తగ్గి.. తులం బంగారం ధర రూ. 93,750 దగ్గర ట్రేడ్ అవుతోంది. మరోవైపు 18 క్యారెట్ల గ్రాము బంగారం ధర 570 రూపాయిలు తగ్గి 10 గ్రాముల ధర రూ.76,710 దగ్గర ట్రేడ్ అవుతోంది. వెండి ధర మాత్రం కాస్త ఉపశమనం కలిగించింది. కేజీ వెండి రూ.1,17, 000 దగ్గర ట్రేడ్ అవుతుంది. చెన్నైలో మాత్రం కేజీ సిల్వర్ ధర రూ.1, 27, 00 ఉండగా.. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరులో మాత్రం రూ.1,17,000 దగ్గర ట్రేడ్ అవుతుంది.

## హైదరాబాద్‌లో జెడ్‌ఎస్ కార్యాలయం

**హైదరాబాద్,తెలంగాణ దిశ:**మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్, టెక్నాలజీ సంస్థ జెడ్‌ఎస్ హైదరాబాద్‌లో కొత్త కార్యాలయం ప్రారంభించింది. హైటెక్ సిటీలోని రహేజా ఐటీ పార్క్‌లో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయంలో 500-600 మంది ఉద్యోగులు పని చేయవచ్చని జెడ్‌ఎస్ వెల్లడించింది. దేశంలోని హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్ జీసీసీల కోసం తన సర్వీస్ సామర్థ్యాలు విస్తరించే వ్యూహం లో భాగంగానే ఈ కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపింది. హైదరాబాద్‌లో తాము కార్యకలాపాలు ప్రారంభించిన ఏడాది లోగానే ఈ వ్యూహాత్మక విస్తరణ కూడా చేపట్టినట్టు కంపెనీ రీజినల్ మేనేజింగ్ ప్రిన్సిపల్ మోహిత్ సూద్ తెలిపారు. అమెరికాలోని ఇవాన్‌స్టన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న జెడ్‌ఎస్ ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న 35 కార్యాలయాల్లో 13,000 మంది పని చేస్తున్నారు. భారత్‌లోని పుణె, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, గురుగ్రామ్, నోయిడా కార్యాలయాల్లో 10,000 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

## బీఎండబ్ల్యూ కార్లు ప్రియం



న్యూఢిల్లీ: జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ కొనుగోలుదారులకు మరోసారి షాకిచ్చింది. వచ్చే నెల 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల మోడళ్ల ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్టు తాజాగా ప్రకటించింది. అంతర్జాతీయంగా సరఫరా వ్యవస్థలో వచ్చిన మార్పులు, ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ తీవ్ర ఆటుపోట్లకు గురికావడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని బీఎండబ్ల్యూ గ్రూపు ఇండియా ప్రెసిడెంట్, సీఈవో విక్రమ్ పవాహ్ తెలిపారు.ప్రస్తుతం సంస్థ రూ.46.9 లక్షలు మొదలుకొని రూ.2.6 కోట్ల లోపు ధర కలిగిన మోడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది. ప్రస్తుత పండుగ సీజన్‌లో మరిన్ని నూతన మోడళ్లను దేశీయ మార్కెట్లోకి విడుదల చేయనున్నట్టు ఆయన ప్రకటించారు.

## అగ్నివీర్లకు తక్కువ వడ్డీకే రుణాలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ:**దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)..79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అగ్నివీర్లకు ప్రత్యేక వ్యక్తిగత రుణ స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈస్కీం కింద తక్కువ వడ్డీకే రూ.4 లక్షల వరకు వ్యక్తిగత రుణం తీసుకోవచ్చును. ఈ రుణాలపై ప్రాసెసింగ్ ఫీజును పూర్తిగా ఎత్తివేసిన బ్యాంక్.. 10.50 శాతం వార్షిక వడ్డీకి రుణాలు మంజూరు చేయనున్నట్టు బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు.అగ్నిపథ్ స్కీం ముగిసేలోగా తిరిగి చెల్లింపులు జరిపేవిధంగా స్కీంను తీర్చిదిద్దింది. సెప్టెంబర్ 30లోపు తీసుకునే రుణాలకు ఈ వడ్డీరేటు వర్తించనున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వల్పకాలం అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్ ప్రోగ్రాం కింద వీరిని నియమించుకున్నది.




# ఆవు పేడతో లక్షలు.. నిషా జైస్వాల్ సక్సెస్ స్టోరీ..



కోవిడ్ మహమ్మారి ఎందరో జీవితాలను ప్రభావితం చేసింది. అలా కోవిడ్ కారణంగా ప్రభావితం అయిన వారిలో మధ్యప్రదేశ్‌లోని రేవా పట్టణంలోని నాకా ప్రాంతంలో నివసించే నిషా ఒకరు. లాక్‌డౌన్ కారణంగా ప్రజలు ఉద్యోగాలు కోల్పోతున్న సమయంలో నిషా బ్యాంకింగ్ పరీక్షలకు సిద్ధమవుతోంది. ఈక్రమంలో ఆమె ఉద్యోగం కోసం వేచి ఎదురుచూడకుండా, కోవిడ్ సమయంలోనే తనే నలుగురికి ఉపాధిని ఇచ్చేలా ఒక స్టార్టప్‌ను ప్రారంభించింది. ఇంతకి ఆమె స్థాపించిన స్టార్టప్ ఏంటి, అసలు ఆమె సక్సెస్ స్టోరీ ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.. నిషా తండ్రి పంచాయతీ కార్యదర్శి, ఆమె తల్లి గృహిణి. ఆమెకు ఒక అక్క, చార్టర్డ్ అకౌంటెంట్ అయిన సోదరుడు ఉన్నారు. నిషా రేవాలోని సెంట్రల్ అకాడమీ స్కూల్ నుంచి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, భోపాల్‌లోని బర్కతుల్లా విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. తర్వాత ఆమె బ్యాంకింగ్ పరీక్షలకు సిద్ధం కావడం ప్రారంభించింది. కరెక్ట్‌గా అదే సమయానికి కోవిడ్ మహమ్మారి కారణంగా ఆమె తన చదువును మధ్యలో వదిలేసింది. ఇక దేని కోసం ఎదురుచూడకుండా తానే ఒక స్టార్టప్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. చిన్నప్పటి నుంచి తనకు, తన కుటుంబానికి ఆవులంటే చాలా అభిమానం అని నిషా తెలిపింది. ఆమె కుటుంబ సభ్యులు కొందరు చాలా కాలంగా ఆవులను పెంచుతున్నారు. లాక్‌డౌన్ సమయంలో ఇంట్లో ఖాళీగా ఉన్నప్పుడు ఆమెకు తన సొంత వెంచర్‌ను ప్రారంభించాలనే ఆలోచన వచ్చింది. ఆవు పేడతో అగరుబత్తులు తయారు చేయాలనే ఆలోచన చేసినట్లు నిషా పేర్కొంది. తన ఆలోచన రూపం దాల్చడానికి తన అన్నయ్య రూ.4 లక్షలు ఇచ్చి స్టార్టప్ ప్రారంభించడానికి సహాయం చేశాడంది. వ్యాపారులకు ఉచితంగా అగరుత్తులు ఇవ్వడం అనే నిషా మార్కెట్ ప్లాన్ సక్సెస్ అయ్యింది. చివరికి వినియోగదారుల నుంచి అగరుబత్తులకు మంచి స్పందన లభించింది. ఆమె ఉత్పత్తి న్యాణమైనదని, గుర్తించిన ప్రజలు ఆమె విజయంలో కీ రోల్ ప్లే చేశారు. క్రమక్రమంగా మార్కెట్లో ఆమె అగరుబత్తులకు డిమాండ్ పెరగడంతో, నిషా క్రమంగా తన వ్యాపారాన్ని విస్తరించింది. ఆమె అగరుబత్తులను పెద్ద మొత్తంలో తయారు చేయడానికి ఒక ఆటోమేటిక్ యంత్రాన్ని కొనుగోలు చేసింది. ఈక్రమంలో ఆమె తన స్టార్టప్‌లో కొంతమంది స్థానికులకు ఉపాధి కల్పించింది. ప్రతి సంవత్సరం ఆమె దాదాపు రూ. 2 లక్షలు సంపాదిస్తున్నట్లు, ఇప్పటి వరకు తన స్టార్టప్ రూ.5 నుంచి రూ.6 లక్షల లాభం సంపాదించిందని చెప్పారు. ఆవు పేడతో తయారు చేసిన సువాసన గల ధూపం కర్రలకు నిషా పేటెంట్ పొందింది. ఆమె తన బ్రాండ్‌కు 'సాత్విక్' అని పేరు పెట్టింది. తన తయారు చేసే ప్రాడక్ట్స్ పర్యావరణ అనుకూలంగా ఉంటాయని తెలిపింది. సాత్విక్ బ్రాండ్ వస్తువులు గులాబీ, లావెండర్, గుగ్గల్, పైనాపిల్, గంధపు చెక్క వంటి వివిధ సువాసనలలో లభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది భారతీయ రైల్వేల 'వన్ స్టేషన్, వన్ ప్రొడక్ట్' పథకంలో కూడా ఎంపికైంది. ఈ పథకం కింద ఈ ఉత్పత్తులు రేవా రైల్వే స్టేషన్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొంది. ఇవే కాకుండా ఆమె ఇల్లు, కార్యాలయ అలంకరణ కోసం ఉత్పత్తులను కూడా తయారు చేస్తున్నట్లు తెలిపారు. దీపావళి సందర్భంగా ఇళ్లను అలంకరించడానికి ఆవు పేడతో తయారు చేసిన ఆకర్షణీయమైన దియాలను, పర్యావరణ అనుకూల రాఖీలతో సహా అనేక ఉత్పత్తులను తయారు ఆమె చేస్తున్నారు. నిషా తన ఉత్పత్తులను అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ వాణిజ్య వేదికలలో త్వరలో విక్రయించాలని చూస్తున్నట్లు తెలిపారు. నిషా ప్రస్థానం ఎందరో యువతులకు ప్రేరణగా నిలుస్తుంది.

# కనీస నిల్వ నిర్ణయం బ్యాంకుల ఇష్టం



గౌజారియా (గుజరాత్): బ్యాంకులకు పొదుపు ఖాతాల కనీస నగదు నిల్వ పరిమితిని నిర్ణయించే స్వేచ్ఛ ఉందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఇది ఆర్‌బీఐ నియంత్రణ పరిధిలోకి రాదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో రెండో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకింగ్ సంస్థ ఐసీఐసీఐ బ్యాంక్ తన పొదుపు ఖాతాల కనీస నిల్వ పరిమితిని 10,000 నుంచి ఏకంగా రూ.50,000కు పెంచడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గుజరాత్‌లోని గౌజారియా గ్రామ పంచాయతీలో సోమవారం నిర్వహించిన ఓ ఆర్థిక సమ్మిళిత కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మల్హోత్రాను మీడియా వర్గాలు ఇదే విషయంపై ప్రశ్నించాయి. "పొదుపు ఖాతాల కనీస నిల్వ పరిమితిపై నిర్ణయాన్ని ఆర్‌బీఐ ఆయా బ్యాంకులకే వదిలేసింది. కొన్ని బ్యాంకులు కనీస నిల్వను రూ.10,000గా నిర్ణయించగా.. మరికొన్ని రూ.2,000కు పరిమితం చేశాయి.

# వాణిజ్య లోటు పైపైకి.. గత నెల 8 నెలల గరిష్ఠానికి చేరిక




న్యూఢిల్లీ: దేశంలో ఎగుమతులు, దిగుమతుల మధ్య వ్యత్యాసానికి సూచికగా ఉండే వాణిజ్య లోటు గత నెలలో ఏకంగా 8 నెలల గరిష్ఠాన్ని తాకింది. గురువారం విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారిక గణాంకాల ప్రకారం జూలైలో భారత వాణిజ్య లోటు 27.35 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గత ఏడాది నవంబర్ తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. నాడు 31.77 బిలియన్ డాలర్లుగా వాణిజ్య లోటు ఉన్నది. జూలైలో దేశంలోకి ఆయా దేశాల నుంచి వచ్చిన దిగుమతుల్లో.. మన దేశం నుంచి వివిధ దేశాలకు వెళ్లిన ఎగుమతులు దాదాపు సగానికే పరిమితమయ్యాయి మరి. దేశీయ ఎగుమతులు గత నెలలో 37.24 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. దీంతో గతంతో పోల్చితే 7.29 శాతం వృద్ధి కనిపిస్తున్నది. నిజానికి అంతకుముందు రెండు నెలలూ ఎగుమతులు పడిపోయాయి. అయితే జూలైలో పుంజుకున్నాయి. మరోవైపు దేశంలోకి దిగుమతుల విలువ 64.59 బిలియన్ డాలర్లుగా ఉన్నది. మునుపటితో చూస్తే 8.6 శాతం పెరిగింది. అందుకే వాణిజ్య లోటు ఇంతలా ఎగిసిందని మార్కెట్ నిపుణులు ప్రస్తుత పరిస్థితిని విశ్లేషిస్తున్నారు. కాగా, దేశంలో అన్ని రకాల వస్తూత్పత్తుల తయారీ పెరిగితే.. దిగుమతుల్ని తగ్గించుకోవచ్చని, తద్వారా విదేశీ మారకపు నిల్వలను కాపాడుకోవచ్చని అంటున్నారు. అలాగే ప్రస్తుతం అమెరికా టారిఫ్‌ల దృష్ట్యా ఆయా దేశాలకు ఎగుమతుల్ని పెంచుకోవడానికున్న అవకాశాలను అన్వేషించాలని కూడా కేంద్ర ప్రభుత్వానికి వారు సూచిస్తున్నారు. ఫలితంగా వాణిజ్య లోటును కట్టడి చేయవచ్చని, డాలర్ల రాకనూ పెంచుకోవచ్చని సలహా ఇస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి 4 నెలల్లో (ఏప్రిల్-జూలై) దేశ ఎగుమతులు 3.07 శాతం పెరిగి 149.2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అయితే ఇదే సమయంలో దిగుమతులు 5.36 శాతం ఎగిసి 244.01 బిలియన్ డాలర్లుగా నమోదు కావడం గమనార్హం. దీంతో వాణిజ్య లోటు 94.81 బిలియన్ డాలర్లుగా ఉన్నది. కాగా, దేశ ఎగుమతుల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ భరత్‌వాల్ అన్నారు.అమెరికాతో ఇలా.. ఈ జూలైలో అమెరికాకు భారత్ నుంచి వెళ్లిన ఎగుమతుల్లో 19.94 శాతం వృద్ధి కనిపిస్తున్నది.

# మళ్లీ పెరిగిన పసిడి ధర..




బంగారం ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల కారణంగా పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపడంతో ఇటీవల ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరాయి. ఆ తర్వాత ధరలు స్వల్పంగా దిగివచ్చినా మళ్లీ పైపైకి కదులుతున్నాయి. స్టాకిస్టులు కొనుగోలు చేయడంలో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో పసిడి ధర మళ్లీ పెరిగింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. గురువారం 24 క్యారెట్ల బంగారంపై రూ.100 పెరగడంతో తులం ధర రూ.1,01,420కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల పుత్తడి ధర రూ.400 పెరిగి తులానికి రూ.1,01,000కి పెరిగింది. అదే సమయంలో వెండి ధర సైతం భారీగానే పెరిగింది. రూ.1500 పెరిగి కిలోకు రూ.1,13,500లకు ఎగిసింది. సెప్టెంబర్‌లో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందని అంచనాలున్నాయి. ఈ క్రమంలో బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. లేబర్ మార్కెట్‌లో మందగమనం సంకేతాలు అదనపు సడలింపులకు అవకాశం కల్పించాయని ఆగ్‌మాంట్ పరిశోధన విభాగాధిపతి రెనిషా చైనాని పేర్కొన్నారు.ఇటీవల అమెరికా వినియోగదారుల ధరల సూచిక నివేదిక సుంకం ఆధారిత ద్రవ్యోల్బణ ఆందోళనలను తగ్గించిందని నిపుణులు పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్‌లో న్యూయార్క్‌లో బంగారం స్వల్పంగా పెరిగి ఔన్స్‌కు 3,356.96 డాలర్లకు చేరుకుంది. అయితే, స్పాట్ వెండి ఔన్సుకు 0.41 శాతం తగ్గి 38.35కి చేరింది. అమెరికా ఉత్పత్తిదారుల ధరల సూచిక, నిరుద్యోగ డేటా కంటే ముందస్తుగా బంగారం పెరుగుతూనే ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా మాట్లాడుతూ వాషింగ్టన్, బీజింగ్ ట్రేడ్ డీల్‌కు 90 విరామం ప్రకటించారు. అమెరికా, యూరోపియన్ యూనియన్, ఉక్రెయిన్, రష్యా నేతలతోనూ చర్చలు జరుపనున్నారు. ఈ క్రమంలో మార్కెట్‌పై మరింత ప్రభావం కనిపించే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ రీసెర్చ్ అనలిస్ట్ (కమోడిటీ అండ్ కరెన్సీ) జతిన్ త్రివేది మాట్లాడుతూ డాలర్ బలహీనపడడం కారణంగా బంగారం ధరలకు మద్దతు లభించిందన్నారు. వివిధ దేశాలపై కొనసాగుతున్న సుంకాలు సైతం దోహదపడ్డాయన్నారు.

## ఒక నెలలో రూ.18 వేల కోట్లు వెనక్కి.. స్టాక్ మార్కెట్‌పై ప్రభావం ఎంతంటే..!

భారత స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడిదారులు నిరంతరం డబ్బును ఉపసంహరించుకుంటున్నారు. ఒక ఆగస్టు నెలలోనే దలాల్ స్ట్రీట్ నుంచి రూ.18 వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. మొదటి త్రైమాసికంలో కంపెనీల బలహీన ఫలితాలు, అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు, రూపాయి విలువ పతనం కారణంగా విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు ఆగడం లేదని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీని కారణంగా మార్కెట్లో కూడా చాలా ఒత్తిడి కనిపిస్తోందని అన్నారు. గత వారంలో స్టాక్ మార్కెట్ మందకొడిగా కొనసాగింది. వారంలో చివరి ట్రేడింగ్ రోజైన శుక్రవారం.. మార్కెట్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 765.47 పాయింట్లు పడిపోయి 79,857.79 వద్ద ముగిసింది. సూచి పతనానికి ప్రధాన కారణాలలో ఒకటి మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడిదారులు వేగంగా డబ్బును ఉపసంహరించుకోవడమని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు 2025లో ఇప్పటివరకు భారత స్టాక్ మార్కెట్ నుంచి రూ.1.13 లక్షల కోట్లు ఉపసంహరించుకున్నారు. డిపాజిటరీ డేటా ప్రకారం.. ఆగస్టు 1 - 8 మధ్య, షేర్ల నుంచి రూ.17,924 కోట్లు ఉపసంహరించుకున్నారు. జూలైలో కూడా రూ.17,741 కోట్లు ఉపసంహరించుకున్నారు. కానీ మార్చి, జూన్ మధ్య కాలంలో భారత స్టాక్ మార్కెట్‌లో రూ.38,673 కోట్లు పెట్టుబడి పెట్టారు. మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ ఇండియాకు చెందిన హిమాన్షు శ్రీవాస్తవ మాట్లాడుతూ.. ఇటీవల చోటుచేసుకుంటున్న విదేశీ పెట్టుబడిదారులు ఉపసంహరణలకు భారత్-అమెరికా వాణిజ్య ఉద్రిక్తతలు పెరగడం, బలహీనమైన త్రైమాసిక ఫలితాలు, రూపాయి విలువ తగ్గడం కారణమని అన్నారు. జూలై చివరలో అమెరికా భారతీయ వస్తువులపై 25% సుంకం విధించింది. దానికి గత వారం అదనంగా 25% సుంకాన్ని జోడించింది. ఇది మార్కెట్లో భయాన్ని, షేర్ల విక్రయానికి కారణం అయ్యిందని అభిప్రాయపడ్డారు.ఏంజెల్ వన్ విశ్లేషకుడు వకార్ జావేద్ ఖాన్ మాట్లాడుతూ.. ఈపరిస్థితి %ఫీ×% సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని, పెట్టుబడిదారులు రిస్క్-విముఖత వ్యూహాన్ని అనుసరించారని అన్నారు. అమెరికా బాండ్ దిగుబడి పెరుగుదల కారణంగా విదేశీ మూలధనం అమెరికా వైపు కదులుతోందని పేర్కన్నారు. అయితే, ఈ కాలంలో, సాధారణ రుణ పరిమితిలో రూ.3,432 కోట్లు, రూ.58 కోట్లు పెట్టుబడి పెట్టాయి. భవిష్యత్తులోసెంటిమెంట్ బలహీనంగా ఉండవచ్చని, వచ్చే వారం మార్కెట్ దిశను వాణిజ్య చర్చలు, సుంకాల వివాదాలు నిర్ణయిస్తాయని ఖాన్ తెలిపారు.




## పెరుగుతున్న చిన్న నోట్లు



హైదరాబాద్,: ఏటీఎంలలో రూ.500 నోట్లతోపాటు చిన్న నోట్లు (రూ.200, రూ.100 నోట్లు) కూడా ఎక్కువగా అందుబాటులో ఉంటున్నాయి. రూ.500 నోట్లను రద్దు చేస్తున్నట్టు ఇటీవల మీడియా, సోషల్ మీడియాల్లో వార్తలు చక్కర్లు కొట్టిన నేపథ్యంలో ఇది ప్రాధాన్యంగా మారింది. నిజానికి ఈ అంశంపై ఇటీవలే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.500 నోట్లను రద్దుచేసే యోచనదీ లేదని.. అయినప్పటికీ ఏటీఎంల ద్వారా చిన్న నోట్ల చలామణిని పెంచుతున్నట్టు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ప్రజల అవసరాల దృష్ట్యానే ఇదంతా అని వివరించారు.ఈ ఏడాది సెప్టెంబర్ 30నాటికి కనీసం 75 శాతం ఏటీఎంలు, వచ్చే ఏడాది మార్చి 31కల్లా 90 శాతం బ్యాంకుల్లో తప్పనిసరిగా రూ.100, రూ.200 నోట్లు కూడా అందుబాటులో ఉంచాలని ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అన్ని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది.

## పతంజలి లాభం 180 కోట్లు

న్యూఢిల్లీ,: యోగా గురువు బాబా రాందేవ్‌నకు చెందిన పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్‌తో ముగిసిన మూడు నెలలకాలానికిగాను సంస్థ రూ.180.35 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. నిర్వహణ ఖర్చులు అధికంకావడంతో గతేడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.262.72 కోట్ల లాభంతో పోలిస్తే 31 శాతం తగ్గింది.సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.7,202 కోట్ల నుంచి రూ.8,912 కోట్లకు ఎగబాకింది. మరోవైపు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్య కార్యదర్శి దుర్గ శంకర్ మిశ్రాను నాన్-ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా నియమించుకున్నది.



# సినిమా..




## రవితేజ 'మాస్ జాతర' టీజర్ రిలీజ్

మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రంలో రవితేజ రైల్వే పోలీస్‌గా కనిపించబోతున్నాడు. టీజర్‌లో 'నాకంటూ ఓ చరిత్ర ఉంది..' అంటూ మాస్ డైలాగ్‌తో అలరించాడు రవితేజ. ఇక ఈ సినిమాలో రైల్వే పోలీస్ పాత్రలో కనిపించబోతున్నాడు ఈ మాస్ హీరో.

## ప్రభాస్ అభిమానులకి గుడ్ న్యూస్..



ప్రభాస్ పెళ్లిగురించి ఎన్నో ఏళ్ళుగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ప్రభాస్ మాత్రం ప్రతి ఏడాది తన పెళ్లిని వాయిదా వేసుకుంటూ వస్తున్నాడు. హీరోయిన్ అనుష్కతో ప్రభాస్ ప్రేమలో ఉన్నాడని.. వీరిద్దరు త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారంటూ జోరుగా ప్రచారాలు నడుస్తున్నాయి. అయితే దీనిని వారిద్దరు ఖండిస్తూనే వస్తున్నారు. తాము మంచి స్నేహితులమని అంతకు మించి ఏమీ లేదని చెప్పిన కూడా ఏదో ఒక వార్త పుట్టిస్తూనే ఉన్నారు. మరోవైపు 'ఆదిపురుష్' సినిమా హీరోయిన్ కృతి సనన్‌తో ప్రభాస్ ప్రేమలో ఉన్నాడని పుకార్లు వినిపించాయి.షూటింగ్‌లో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిందని, త్వరలో పెళ్లి చేసుకోనున్నారని గుసగుసలు వినిపించాయి. కృతి సనన్‌తో ప్రేమ వ్యవహారం గురించి అన్‌స్టాప్‌బుల్ షోకు ప్రభాస్ గెస్ట్‌గా వచ్చిన సమయంలో బాలయ్య ప్రభాస్‌ను నేరుగానే ప్రశ్నించాడు. బాలకృష్ణ ప్రశ్నలకు ప్రభాస్ సమాధానం దాటవేసిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో చాలానే వైరల్ అయ్యాయి. ప్రభాస్ పెళ్లి గురించి చాలా ఏళ్ల నుంచి అభిమానులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రభాస్ పెళ్లి గురించి గత పదేళ్లుగా సినీ అభిమానుల్లో, మీడియాలో చర్చ జరుగుతూనే ఉంది. తాజాగా పెద్దమ్మ శ్యామలా దేవి ప్రభాస్ పెళ్లి గురించి క్లారిటీ ఇచ్చారు. మీడియాతో మాట్లాడిన ఆమె.. బయట అమ్మాయో, సినిమా అమ్మాయా అనేది తెలియదు కానీ, ప్రభాస్ పెళ్లి మాత్రం ఖచ్చితంగా జరుగుతుంది అని స్పష్టం చేసింది. దీంతో డార్లింగ్ ఫ్యాన్స్ తెగ సంబరపడిపోతున్నారు. కాగా, శ్రావణమాసం కావడంతో శ్యామలా దేవి తన కుటుంబ సభ్యులతో కలిసి ద్రాక్షారామంలోని భీమ లింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేసింది. పూజా కార్యక్రమాల అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభాస్ పెళ్లిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాదైన కావొచ్చు లేదంటే వచ్చే ఏడాది అయిన ప్రభాస్ పెళ్లి జరుగుతుందని ప్రభాస్ పెద్దమ్మ అన్నారు.

## విడాకుల రూమర్స్.. జీవితం ఎన్నో పాఠాలు నేర్పింది



హన్సిక మోత్వాని.. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్న పేరు.. ఈ హీరోయిన్ భర్తతో విడాకులు తీసుకోబోతుంది అనే రూమర్స్ తో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. అయితే అలాంటి హన్సిక తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో ఒక సంచలన పోస్ట్ పెట్టింది.అయితే విడాకుల వార్తలు వినిపిస్తున్న వేళ హన్సిక ఇలాంటి ఒక పోస్ట్ పెట్టడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మరి ఇంతకీ హన్సిక పెట్టిన ఆ పోస్ట్ లో ఏముంది అనేది ఇప్పుడు తెలుసుకుందాం. తాజాగా హన్సిక మోత్వాని బర్త్డే కావడంతో ఆమె తన అభిమానులు, సెలబ్రిటీలు, కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ వీళ్ళందరి నుండి వచ్చిన విషెష్ కి రిప్లై ఇస్తూ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. ఇక ఆ పోస్టులో ఏముందంటే.. "ఈ సంవత్సరం నా జీవితం నేను అడగకుండానే నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. నాలో ఏదో తెలియని బలం ఉంది అనే విషయాన్ని కూడా బయట పెట్టింది. నా బర్త్ డే రోజున మీ అందరి శుభాకాంక్షలుతో నా హృదయం ఉప్పొంగిపోతోంది.. నా మనసు చాలా ప్రశాంతంగా ఉంది. ఎందుకంటే ఒక్కోసారి చిన్న చిన్న విషయాలు కూడా ఎక్కువ ఆనందాన్ని కలిగిస్తాయి..మీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు" అంటూ తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో ఒక ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది.అయితే విడాకుల రూమర్స్ వినిపిస్తున్న వేళ హన్సిక పెట్టిన ఏ చిన్న పోస్ట్ అయినా సరే అది క్షణాల్లో వైరల్ అవుతుంది. అలా తాజాగా హన్సిక తన బర్త్డేకి విషెస్ చెప్పిన వారి గురించి,అలాగే 2025 సంవత్సరం గురించి ఉద్దేశిస్తూ పెట్టిన ఈ పోస్ట్ కూడా వైరల్ గా మారింది. ముఖ్యంగా హన్సిక విడాకుల వార్తలు వినిపిస్తున్న వేళ ఈ సంవత్సరం నాకెన్నో పాఠాలు నేర్పింది అని పెట్టిన పోస్ట్ సోషల్ మీడియాలో చర్చకు దారి తీస్తోంది. మరి హన్సిక ఇప్పటికైనా తన విడాకుల వార్తలపై స్పందించి నిజమో కాదో చెబుతుందా? అనేది వేచి చూడాలి.

## దురలవాట్లతో కాలేయ అనారోగ్యం



కాలేయం లేదా లివర్ అనేది శరీర అవయవాల్లో అతి పెద్దది మాత్రమే కాకుండా అత్యంత ప్రధానమైనదిగా వైద్య రంగం వర్గీక రించింది. సక్రమ జీవ వ్యవస్థ కొనసాగింపు, విష పదార్థాలను వడపోసి విసర్జించడం, అత్యవసర జీవ పదార్థాలను తయారు చేయడం, జీర్ణ వ్యవస్థ నుంచి పోషకాలతో నిండిన మంచి రక్తాన్ని తీసుకొని శరీర అవయవాలకు సరఫరా చేయటం లాంటి 500 పైగా విధులను నిర్వహిస్తూ మనకు నిత్య ఆరోగ్య సౌభాగ్యాన్ని కాలేయం అందిస్తున్నది. మన చెడు అలవాట్ల ప్రభావం ప్రత్యక్షంగా కాలేయం మీదనే పడుతుందనే కనీస పరిజ్ఞానర మనకు వుండాలి. లివర్ ఆరోగ్యమే మన ఆరోగ్యమని తలచి జీవనశైలిని మార్చుకోవాలి. ప్రపంచవ్యాప్తం గా దాదాపు 20 లక్షల మంది కాలేయ సంబంధ వ్యాధులతో చనిపోతున్నారని, మరణానికి కారణమైన వ్యాధుల్లో లివర్ వ్యాధులు కూడా ఉన్నాయని తెలుసుకోవాలి. అన్ని వయసుల వారిలో దాదాపు 30 శాతం మందిని కాలేయ సంబంధ రుగ్మతలు వేధిస్తున్నట్లు అంచనా వేస్తున్న వేళ మన కాలేయాన్ని మనమే రక్షించుకోవడం అత్యవసరం.

శరీరానికి శక్తినిచ్చే కేంద్రంగా విలక్షణ విధులను నిర్వహిస్తున్న కాలేయం పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 19 ఏప్రిల్ రోజున "ప్రపంచ కాలేయ దినం" పాటిస్తున్నాం. ఈ ఏడాది ఇతివృత్తంగా "ఆహారమే ఔషధం" అనే అంశాన్ని తీసుకొని విస్తృత ప్రచారం చేస్తున్నారు. మన తీసుకునే ఆహారమే మన లివర్ ఆరోగ్యాని కి లేదా అనారోగ్యానికి హేతువుగా మారుతుందని గమనించాలి. ఆల్కహాల్ సేవనం, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, స్థూలకాయం, అనవసర ఔషధాల దుష్ప్రభావం, జన్యుపరమైన అంశాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల కారక జీవనశైలి లాంటి అంశాలు కాలేయ అనారోగ్యానికి హేతువులు. దురలవాట్లు పెరిగి పెరిగి ఫ్యాటీ లివర్, హెపటైటిస్ (కామెర్లు), లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్, లివర్ సిర్రోసిస్ లాంటి ప్రాణాంతక కాలేయ అనారోగ్యాలు కలుగుతాయి. చెడు అలవాట్లు మితిమీరి చర్మం/కళ్లు పసుపు పచ్చగా మారడం, కడుపు నొప్పి లేదా వాపు రావడం, అకారణంగా బరువు తగ్గడం, ఆకలి మందగించడం, మూత్రం ముదురు పసుపు రంగులోకి మారడం, చర్మ దురద లాంటి పలు రోగ లక్షణాలు కనిపిస్తాయి. మన జీవనశైలిలో పలు మార్పులు చేసుకొన్నపుడు మన కాలేయం ఉత్తేజితమౌతుంది. ఆరోగ్యం సమకూరుతుంది. నిత్యం శారీరక వ్యాయామం, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, ఆల్కహాల్ సేవన దురలవాటుకు దూరంగా ఉండడం, విష పదార్థాలకు ఎక్స్‌పోజ్ కాకుండా ఉండడం లాంటి అంశాలు మన కాలేయ ఆరోగ్యానికి పునాదులుగా మారతాయి. సమతుల పోషకాహారం తీసుకోవడంతో లివర్ సంబంధ అనారోగ్యాలైన కాలేయ వాపు, కాలేయ రుగ్మతలు పూర్తిగా పలుచబడి మానవ శ్రేయస్సుకు ఊతం ఇస్తాయి.

## కియారా బికినీ సీన్స్ కోసం డిమాండ్స్..



బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ బికినీ సీన్స్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే. ఆమె ఫిమేల్ లీడ్ రోల్ లో నటించిన వార్ -2 మూవీ మరో రెండు రోజుల్లో విడుదల కానుంది. బీ టౌన్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను యష్ రాజ్ ఫిలింస్ బ్యానర్ పై ఆదిత్య చోప్రా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. YRF స్పై యూనివర్స్ లో భాగంగా రూపొందిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న మూవీ.. ఆగస్టు 14వ తేదీన విడుదల కానుంది. వరల్డ్ వైడ్ గా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ అవ్వనుంది. నవ్వులే నవ్వులు అయితే సినిమాలో కియారాబికినీలో సందడి చేయను న్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ విషయాన్ని మచ్చు చూపించారు మేకర్స్. దీంతో ఆ విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. యూత్‌ను తెగ ఆకట్టుకున్నాయి. నెవర్ బిఫోర్ అనేలా అమ్మడు బికినీ లోఉందని అంతా కొనియాడారు. ఎంతో మంది బ్యూటీలు బికినీలో కనపడినా... కియారా మాత్రం సూపర్ అని తెలిపారు. సిల్వర్ స్క్రీన్ పై చూసేందుకు ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. కియారా బికినీ సీన్స్ అయినా చూడడానికి మూవీకి వెళ్లాలని కొందరు ఫిక్స్ అయినట్లు ఇప్పటికే టాక్ వచ్చింది. అయితే వారికి సెన్సార్ బోర్డు చిన్నపాటి షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఓ సాంగ్ లో కియారా బికినీలో కనపడనుండగా.. కొన్ని సెన్సువల్ విజువల్స్ ను కట్ చేయాలని సెన్సార్ బోర్డు అధికారులు ఆదేశించినట్లు తెలిసింది. సగానికి సగం విజువల్స్‌ను కట్ చేయమన్నారని.. దీంతో మేకర్స్ అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నట్లు సమాచారం. తొమ్మిది సెకన్ల బికినీ సన్నివేశాన్ని తగ్గించినట్లు వినికిడి. దీంతో కియారా ఫ్యాన్స్ నిరాశ వ్యక్తం చేస్తున్నారు. తాము వెయిట్ చేస్తున్న విజువల్స్ ను కట్ చేస్తేఎలా అని క్వశ్చన్ చేస్తున్నారు. అదే సమయంలో ఆ తొమ్మిది సెకన్ల క్లిప్ ను మేకర్స్.. అఫిషియల్ అకౌంట్ ద్వారా యుట్యూబ్ లో అప్లోడ్ చేయాలని కోరుతున్నారు. తమ డిమాండ్ ను తప్పక నెరవేర్చాలని చెబుతున్నారు. సినిమా విడుదలకు ముందు 9 సెకన్ల సెన్సార్ చేసిన క్లిప్ ను పోస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరి వార్ 2 నిర్మాతలు ఆ డిమాండ్ కు తలొగ్గుతారా లేదా అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

## గ్రీన్‌టీతో డయాబెటిస్ అదుపులో ఉంటుందా..?

### షుగర్ బాధితులంతా ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే..!



డయాబెటిస్ అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్యల్లో ఒకటి. ఇది అన్ని వయసుల వారిలో కనిపిస్తుంది. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ డయాబెటిస్‌కి బాధితులుగా మారుతారు. షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకునేందుకు జీవనశైలి, ఆహారం రెండింటినీ మెరుగుపరుచుకోవడం అవసరం. దీన్ని అదుపులో ఉంచుకునేందుకు గ్లైసెమిక్ ఇండెక్స్ 55 కంటే తక్కువ ఉన్న వాటినే తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. వీటినే తీసుకుంటే షుగర్ వేగంగా పెరిగే ప్రమాదం ఉండదని పేర్కొంటున్నారు. చక్కెర పెరగకుండా నిరోధించేందుకు క్రమం తప్పకుండా గ్రీన్ టీ తాగడం అలవాటు చేసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుందని పలు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ టీ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా.. ప్రపంచవ్యాప్తంగా దాని డిమాండ్ పెరిగింది. ఇది అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే ప్రభావవంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. గ్రీన్ టీ డయాబెటిస్‌కి ఆరోగ్యంపరంగా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. గ్రీన్ టీ కేవలం రిఫ్రెషర్ పానీయం మాత్రమే కాదని.. వ్యాధుల నుంచి దూరంగా ఉంచడంలో ఇది సహాయపడుతుంది. రక్తంలో షుగర్ లెవల్స్‌ని నియంత్రించేందుకు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి గ్రీన్ టీ గొప్ప పానీయమని పరిశోధకులు గుర్తించారు. గ్రీన్ టీలో కాటెచిన్ అనే మూలకం ఉంటుంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడానికి ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. గ్లూకోజ్‌ను గ్రహించే కణాల సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా రక్తంలో చక్కెరను సమర్థవంతంగా నియంత్రించడంలో ప్రయోజనం పొందొచ్చు. మెడిటేరియన్ డైట్ ప్లాన్‌లో గ్రీన్ టీని చేరిస్తే టైప్-2 డయాబెటిస్‌ని నివారించడంలో సహాయపడుతుందని పరిశోధన చూపిస్తుంది. దీన్ని అలవాట్లు చేసుకున్న వ్యక్తులకు డయాబెటిస్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉన్నది. పరిశోధనలో, గ్రీన్ టీ ఇన్సులిన్ కార్యకలాపాలను పెంచడంలో, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడంలో సహాయపడుతుందని నిపుణులు గుర్తించారు.

అధ్యయనాల్లో ఏం గుర్తించారంటే..?: కొన్ని అధ్యయనాల ప్రకారం.. ప్రతిరోజూ రెండు నుంచి మూడు కప్పుల గ్రీన్ టీ తాగేవారికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 19శాతం తక్కువగా ఉండవచ్చు. ఈ పానీయాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ఉపవాసం సమయంలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఇది కంటి సమస్యలు, గుండె సమస్యలు, నరాల సమస్యలు వంటి మధుమేహం వల్ల కలిగే ఇతర సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ నిర్వహణలో బరువు నియంత్రణ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడంలో గ్రీన్ టీ మీకు సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుంది. గ్రీన్ టీ తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో, రక్తపోటును సమతుల్యం చేయడంలో కూడా సహాయపడుతుందని అధ్యయనాలు గుర్తించాయి. చెడు కొలెస్ట్రాల్ తగ్గించడంలో, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో ఇది సహాయపడే పానీయమని స్టడీస్ చెబుతున్నాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఓ అధ్యయనం ప్రకారం గ్రీన్ టీ తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని 31శాతం తగ్గించుకోవచ్చు. అయితే, గుండె ఆరోగ్యానికి గ్రీన్ టీ వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోవడానికి మరిన్ని క్లినికల్ ట్రయల్స్ అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు.

## పుస్తకాలు చదవడం ఆత్మవిశ్వాసాన్ని పెంచే అలవాటు..

పుస్తకాలు చదవడం అనేది మన జీవితంలో అత్యంత ఉపయోగకరమైన అలవాట్లలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇది మన యొక్క వ్యక్తిత్వాన్ని పెంపొందించే, మన ఆలోచనలను విస్తరించే మరియు మన అనుభవాలను పెంచే గొప్ప మార్గం. పుస్తకాలు చదవడం మనకు కేవలం కొత్త సమాచారం మాత్రమే అందించదు, దానితో పాటుగా మనిషి యొక్క ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. మొదటిగా, పుస్తకాలు చదవడం మన ఆలోచనా శక్తిని పెంచుతుంది. రకరకాల పుస్తకాలు, పాఠాలు చదవడం మనం ముందుగా ఊహించని కొత్త ఆలోచనలను, దృక్కోణాలను మనలో నింపుతుంది. ఈ మార్పులు మన ఆలోచనల్లో కొత్త దారులు తెరవడమే కాకుండా సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి. పుస్తకాలు మనకు విజ్ఞానాన్ని, విద్యను అందిస్తాయి. ఎప్పటికప్పుడు కొత్త విషయాలు తెలుసుకోవడం ద్వారా మన మనస్సును తెరవడానికి, మరియు ప్రస్తుతానికి సరిపడే అభిరుచులను పెంచుకోవడానికి అవకాషలభిస్తుంది. వ్యక్తిగత అభివృద్ధి కోసం సాహిత్యం, చరిత్ర,విజ్ఞానం,సైన్స్, సాంఘిక శాస్త్రాలు వంటి విభిన్న విభాగాల్లో పుస్తకాలు చదవడం చాలా ముఖ్యమైంది. అలాగే, పుస్తకాలు మన సమయాన్ని సక్రమంగా వినియోగించడానికి సహాయపడతాయి. టీవీ లేదా సోషల్ మీడియా చూస్తున్నప్పుడు మన సమయం వృథా అవుతుంది

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215